# శుభోదయం

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 220, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) బుధవారం - 23 - అక్టోబర్ - 2024


## భయంకరమైన కథ : ఐసిస్ ఉగ్రవాదులు పిల్లల మాంసాన్ని తినిపించారు..




గాజా ఇంటర్‌నెట్ డెస్క్ :ఐసిస్ ఉగ్రవాదులు చేసే పనుల గురించి ప్రపంచమంతా తెలుసు. తాజాగా ఓ మహిళ చెప్పిన విషయాలు చాలా భయంకరంగా ఉన్నాయి. పిల్లలను చంపి వారి మంసాన్ని కూర వండి పెట్టేవారట .ఐసిస్ ఉగ్రవాదులు పదేళ్ల కిందట అంటే 2014లో ఫౌజియా అమీన్ సిడో అనే మహిళను అపహ రించారు.

మిగతా 2లో..

## రౌడీషీటర్‌తో కారులో వెళ్లిన యువతి - తెల్లారేసరికి బ్రెయిన్ డెడ్




గుంటూరు :గుంటూరు జిల్లా తెనాలిలో దారుణం జరిగింది. శనివారం సాయంత్రం ఓ యువతిని రౌడీ షీటర్ కారులో తీసుకెళ్లాడు. తెల్లారేసరికి యువతి బ్రెయిన్ డెడ్ అయ్యి ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రత్యక్షం అయ్యింది. గుంటూరు జిల్లాలో దారుణ ఘటన జరి గింది. నిన్న సాయంత్రం ఓ వ్యక్తి కారులో వెళ్లిన యువతి

మిగతా 2లో..

## వామ్మో.. రుషికొండ భవనాలకు నెలకు ఇంత కరెంట్ బిల్లు వస్తుందా..!




విశాఖపట్నం : విశాఖపట్నం సమీపంలోని రుషి కొండపై గత ప్రభుత్వం అద్భుతమైన భవనాలను నిర్మించింది. ఎన్నికల కోడ్ వచ్చే వరకు అక్కడ పనులు జరిగాయి. ఎన్నికల ఫలితాల తర్వాత ప్రభుత్వం మారింది. దీంతో అప్ప టినుంచి అక్కడ పెండిగ్ పనులు జరగడం లేదు.

మిగతా 2లో..

# మూడో ప్రపంచ యుద్ధం -ఇండియాకు జలగండం..!!



## భూమి పుట్టుక తర్వాత ఇదే తొలిసారి..
## గ్రీన్ వాటర్ ఫుట్ ప్రింట్‌కు ప్రధాన ఆధారం




ఈ యుద్ధాలు మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తాయని చాలా మంది భయపడు తున్నారు. అయితే, ఈ యుద్ధాల కంటే తీవ్రమైన సమస్య ఒకటి మూడో ప్రపంచ యుద్ధానికి కారణమవుతుందని కొన్నేళ్లుగా కొందరు నిపుణులు, కొన్ని నివేదికలు చెబుతున్నాయి. రాబోయే మూడో ప్రపంచ యుద్ధం వాతావరణ మార్పుల ప్రభావంతో ఏర్పడుతున్న నీటి వనరుల కొరత వల్ల జరగవచ్చని అంటున్నారు. నీటి కొరత, కరిగిపోతున్న హిమానీనదాలు, క్షీణించిన జలాశయాలు, నీటి కాలుష్యం, ఆనకట్టలు, నీటిపై వివాదాలు వంటివి ప్రపంచంలో నీటి సంఘర్షణకు దారితీస్తాయని కొన్ని సంకేతాలు ఇప్పటికే ఉన్నాయి. అయితే, ఇవి ఊహల్లో నుండి వచ్చిన అభిప్రాయాలు కాదు.ఈ నీటి



కొరత తీవ్రమైన ప్రపంచ సంఘర్షణకు దారితీస్తుందనే సిద్ధాంతానికి యూరోపియన్ కమీషన్‌కు చెందిన జాయింట్ రీసెర్చ్ సెంటర్ అధ్య యనం కూడా మద్దతు ఇచ్చింది. వాతావరణ మార్పు, నీటి వనరుల కొరత సామాజిక అశాంతికి, ప్రాంతీయ అస్థిరతకు దారితీస్తుందని అధ్య యనం పేర్కొంది. ప్రపంచ నీటి సంక్షోభం అదుపు తప్పకుండా నిరోధిం చడానికి, నీటిని సమంగా పంచుకోవడానికి, నీటిని స్థిరంగా నిర్వ హించడానికి బలమైన అంతర్జాతీయ యంత్రాంగాలు

మిగతా 2లో..

## ఏపీ ప్రజలకు దీపావళి కానుక..




### మరో పథకం అమలుకు ముహూర్తం ఫిక్స్

విజయవాడ : మరో కీలక పథకాన్ని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తాజాగా.. మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ పథకం అమలు గురించి కీలక ప్రకటన చేశారు. దీపావళి నుంచి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని వివరించారు. దీనికి సంబంధించి విధివిధానాలను ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది.రాష్ట్ర మహిళలకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా మహాశక్తి పథకాన్ని ప్రారంభిస్తామని ప్రకటించింది. ఈ పథకంలో భాగంగా ఏడాది 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించనున్నారు. ఈ పథకం అమలుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. తెల్లరేషన్ కార్డుదారులు 1.47 కోట్ల మంది ఉన్నారు.

మిగతా 2లో..

# ఝార్ఖండ్‌లో పైచేయి ఎవరిది..? ఈసారి హోరాహోరీ తప్పదా..?




న్యూఢిల్లీ : అధికారాన్ని మరోసారి హస్తగతం చేసుకోవాలని ఇండియా కూటమి ప్రయత్నిస్తుంటే.. ఈసారి ఎలాగైనా సీఎం పీఠాన్ని అధిరోహించాలని ఎన్డీఏ కూటమి పావులు కదుపుతోంది.. నువ్వా.. నేనా అంటూ ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నాయి.. దీంతో ఝార్ఖండ్‌లో మరో రసవత్తర పోరు తప్పదన్న ప్రచారం జరుగుతోంది.. ఇంతకీ ఏయే అంశాలను ప్రచార అస్త్రాలుగా మారబోతున్నాయి..? అధికార కూటమి ఏ స్ట్రాటజీతో ప్రచారాన్ని సిద్ధమవుతోంది..? చూద్దాం..81 అసెంబ్లీ స్థానాలున్న ఝార్ఖండ్‌లో దగత ఎన్నికల్లో ఝార్ఖండ్ ముక్తి మోర్చా, కాంగ్రెస్ పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి..

మిగతా 2లో..



## అక్టోబరు 24, 25 తేదీల్లో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

### బంగాళాఖాతం-అండమాన్ సముద్రంలో అల్పపీడనం
### ఎల్లుండికి తుపానుగా మారుతుందన్న ఏపీఎస్డీఎంఏ
### అక్టోబరు 24 నాటికి ఒడిశా-బెంగాల్ తీరాలకు చేరువగా వస్తుందని వెల్లడి

అమరావతి: తూర్పు మధ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర అండమాన్ సముద్రంలో ఇవాళ తెల్లవారుజామున అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ రేపటికి వాయుగుండంగా మారుతుందని, అక్టోబరు 23 నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో

మిగతా 2లో..

## ప్రశాంతంగా ప్రారంభమైన టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు..

### సీఎం రేవంత్ శుభాకాంక్షలు



హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వివాదాల నుడుమ ఎట్టకేలకు గ్రూప్ 1 పరీక్షలు సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభ మయ్యాయి. మధ్యాహ్నం 12.30 నుంచి అభ్యర్థుల్ని ఆయా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తున్నారు. మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత గేట్లు మూసేశారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి. తొలి రోజు మొత్తం 46 పరీక్ష కేంద్రాల్లో 31,383 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. అక్టోబరు 21 నుంచి 27 వరకు టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు హైదరాబాద్ నగర పోలీసులు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఒక్కో పరీక్ష కేంద్రం వద్ద ఎస్సైల నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఉంచారు. అదనంగా పోలీస్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం కూడా పరీక్ష కేంద్రాలను సందర్శించేలా ఏర్పాట్లు చేశారు. పర్యవేక్షణకు 3 కమిషనరేట్లలో ఒక్కో డీసీపీని నోడల్ అధికారిగా నియమించారు. హైదరాబాద్ నగర పరిధిలో ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాలు తరలించే వాహనాలకు టీజీ పీఎస్సీ తొలిసారిగా జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఉపయోగిస్తుంది. టీజీపీ ఎస్సీ ప్రధాన కార్యాలయం నుంచి పరీక్ష కేంద్రాలకు చేరుకునే వారకు వీటిని పర్యవేక్షిస్తారు.

మిగతా 2లో..

## కేటీఆర్ వర్సెస్ సీఎంఓ.. సియోల్ పర్యటనపై ట్వీట్ల యుద్ధం



హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందం సియోల్ (దక్షిణ కొరియా) నగర పర్యటనపై రాజకీయ వాగ్యుద్ధం నడుస్తోంది. దీనిపై ట్విట్టర్ వేదికగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య ట్వీట్ల వార్ జరుగుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును యావత్ దేశం గర్వించే రీతిలో నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. సియోల్ నగరంలో పర్యటించి, అక్కడి 'చియోంగ్ చియాన్' రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అధ్యయనం చేసేందుకు 25 మందితో కూడిన ప్రతినిధి బృందాన్ని తెలంగాణ సర్కారు పంపింది. ఇందుకోసం శనివారమే వారంతా హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ప్రతినిధి బృందం రేపటి (ఈనెల 21) నుంచి ఈనెల 24 వరకు సియోల్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనకు వెళ్లిన వారిలో

మిగతా 2లో..

# నువ్వా మాట్లాడేది?

- 'ఊరికో ఉన్మాదిని పెంచి పోషించి వదిలావ్'
- ఎర్రచందనం స్మగ్లర్లకు టికెట్లు ఇచ్చావ్
- అలాంటి నువ్వు లా అండ్ ఆర్డర్
- శాంతి భద్రతల గురించి మాట్లాడుతున్నావా.?
- వైఎస్ జగన్‌కు మంత్రి నారా లోకేశ్ ప్రశ్నల వర్షం




రాష్ట్రంలో శాంతి భద్రతల గురించి మాజీ సీఎం జగన్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. సొంత పార్టీ నేతలను కూడా ఉపేక్షించకుండా అరెస్ట్ చేసిన చరిత్ర ఆయనది. నువ్వు, నీ కుటుంబం రౌడీలని పెంచి పోషిస్తే, రౌడీ అనే పేరు వినబడటానికే భయపడేలా పీడీ యాక్ట్ పెట్టి శిక్షించింది చంద్రబాబు . తీవ్రవాదంపై పోరాడింది చంద్రబాబు ఇప్పుడు కూడా గత 5 ఏళ్లు నువ్వు పెంచి పోషించిన సైకోలని, రాష్ట్రం నుంచి తరిమి కొట్టి, సైకోల ఫ్రీ రాష్ట్రంగా చేసేది కూడా చంద్రబాబు .' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. జగన్ ట్వీట్‌కు కౌంటర్ ఇస్తూ ట్విట్టర్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు.

అమరావతి : గత ఐదేళ్ల పాలనలో వేల మంది చనిపోయినా ఒక్క సమీక్ష నిర్వహించని జగన్.. ఇప్పుడు శాంతి భద్రతలు, లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడలేకపోతున్నారన్న జగన్ విమర్శలకు ఆయన

మిగతా 2లో..

## ఏపీలో విషాదం.. పెట్రోల్ దాడికి గురైన ఇంటర్ విద్యార్థిని మృతి




కడప : కడప జిల్లాలోని బద్వేల్‌లో పెట్రోల్ దాడికి గురైన ఇంటర్ విద్యార్థిని మృతి చెందింది. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆమె చని పోయింది. శనివారం విద్యార్థినిపై ప్రేమోన్మాది విఘ్నేశ్ పెట్రోల్ పోసి నిప్పంటించాడు. నిందితుడు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నాడు. అయితే ఈ ఘటనకు కారణం ప్రేమ వ్యవహారమే అని ఎక్కువగా వినిపిస్తున్న మాట.బద్వేల్ సమీపంలోని రామాంజ నేయనగర్‌కు చెందిన ఓ బాలిక స్థానిక ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది.

## ఝార్కండ్‌లో పైచేయి ఎవరిది..? ఈసారి హెూరాహెూరీ తప్పదా..?

మొదటి పేజి తరువాయి

ఈసారి కూడా గెలుపు ఖాయమనే ధీమాలో ఆ పార్టీలున్నాయి..ఝార్కండ్ లో 81 సీట్లుండగా..అందులో 28 ఎస్టీ రిజర్వ్ స్థానాలున్నాయి.. వాటిల్లో ఝార్కండ్ ముక్తి మోర్చా పార్టీ బలంగా ఉంది.. సంక్షేమ పథకాలే తమకు మరోసారి అధికారాన్ని తీసుకొస్తాయని ఆ పార్టీ భావిస్తోంది.. అకారణంగా తనను అరెస్టు చేశారన్న సింపతీతో గిరిజన ఓట్లు కొల్లగొట్టొచ్చని సీఎం హేమంత్ సోరెన్ ప్లాన్ గా ఉంది..మరోపక్క గిరిజన తెగల్లో బలమైన నేతగా ఉన్న మాజీ సీఎం మాజీ సీఎం చంపయి సోరెన్ పార్టీని వీడటం మైనస్‌గా చెప్పుకోవచ్చు.. ఝార్కండ్ లో అధికారంపై గురిపెట్టిన బిజేపీ.. ఎన్నికల షెడ్యూల్ కు ముందే ప్రచారం మొదలుపెట్టింది.. బంగ్లాదేశీయుల చొరబాట్లు, అవినీతి, హేమంత్ సోరెన్ అరెస్టులను ప్రచార అస్త్రాలుగా ఎక్కుపెట్టబోతుంది.. మాజీ సీఎం చంపయి సోరెన్ ఆ పార్టీలో చేరడం అదనపు బలంగా చెప్పుకోవచ్చు..ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఝార్కండ్లో ప్రధాని నరేంద్రమోడీతో పాటు.. అమిత్ షాలు పర్యటిస్తున్నారు.. వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తూ.. అధికార పార్టీపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు.. అభ్యర్థులను త్వరగా ప్రకటించి.. ఎన్నికల ప్రచారాలకు బిజేపీ దూకుతోంది.. మొత్తంగా రెండు కూటములు ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ.. అధికారాన్ని చేజిక్కించుకునేందుకు వేగంగా పావులు కదుపుతున్నాయి. చివరికి ఎవరిది పై చేయి అవుతుందో చూడాలి..

## భయంకరమైన కథ : ఐసిస్ ఉగ్రవాదులు పిల్లల మాంసాన్ని తినిపించారు..

మొదటి పేజి తరువాయి

అప్పుడు ఆమె వయసు తొమ్మిదేళ్లు. తాజాగా సిడోను గాజాలో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ గుర్తించి.. కుటుంబానికి అప్పగించింది. ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..తనకు ఎదురైన భయానక పరిస్థితుల గురించి వివరించింది.ఇజ్రాయెల్ దళాలు రక్షించిన యాజిదీ మహిళ ఫౌజియా అమీన్ సిడో. తనకు ఎదురైన భయానక అనుభవాన్ని వెల్లడించింది. రెండు వారాల క్రితం ఆమెను రక్షించారు. ఐసిస్ చెరలో ఉన్నప్పుడు తాను ఎదుర్కొన్న దారుణాలను ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకుంది. తొమ్మిదేళ్ల వయసులో తన సోదరులతో కలిసి ఐసిస్ ఉగ్రవాదులు తనను బందించారని సిడో చెప్పారు. కొన్ని రోజుల తర్వాత బందీలుగా ఉన్న వేలాది మందితో పాటు తాను కూడా సింజార్ నుండి తాల్ అఫార్ వరకు నడిచారు.మూడు రోజుల పాటు ఆకలితో అలమటించిన తర్వాత ఉగ్రవాదులు బందీలకు తినడానికి మాంసం, అన్నం ఇచ్చారు, మాంసం రుచి వింతగా అనిపించింది. కానీ మూడు రోజులుగా ఆకలి వేయడంతో ఆ అన్నం, మాంసం తిన్నారు. కొంతమందికి కడుపు నొప్పులు ప్రారంభమయ్యాయి. తినడానికి ఇచ్చిన మాంసం యాజిదీ పిల్లలదేనని ఐసిస్ ఉగ్రవాదులు తర్వాత బందీలకు చెప్పారు. పిల్లల చిత్రాలను కూడా చూపించారు.ఐసిస్ ఉగ్రవాదులు యాజిదీ బందీలకు మానవ మాంసాన్ని తినిపించడం మామూలే. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయి. ఉగ్రవాద సంస్థకు చెందినవారు తమకు మానవ మాంసాన్ని తినిపించారని చెప్పినప్పుడు, అక్కడ చాలా మంది షాక్ కు గురయ్యారని సిడో చెప్పారు. అందులో ఒకరు విషయం తెలిసి గుండెపోటుతో మరణించారని తెలిపారు.మరో 200 మంది యాజిదీ అమ్మాయిలతో పాటు బేస్ మెంట్ జైలులో సిడోను కొన్ని నెలలు నిర్బంధించారు. అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే మురికి ఆహారం తిని, మంచినీళ్లు తాగి చాలా మంది బాలికలు చనిపోయారు. అండర్ గ్రౌండ్ జైలు నుంచి విడుదలైన తర్వాత తనను ఐదుసార్లు అమ్మేశారని సిడో చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇజ్రాయెల్ సైన్యం నేతృత్వంలోని సైనిక చర్యలో గాజా నుంచి ఆమెను రక్షించారు. దీంతో ఆమె తన కుటుంబం ఉన్న ఇరాక్‌కు తిరిగి రాగలిగింది.తాను వారి చెరలో ఉన్నంత కాలం సబయా అనే పేరుతో జిహాదీలకు విక్రయించినట్టుగా సిడో చెప్పారు. సబయా అనేది అరబిక్ పదం.. అంటే లైంగిక దోపిడీ కోసం బందీగా ఉన్న మహిళ అని అర్థం. గాజాలో నరకంలా బతికానని, స్వస్థలమైన ఇరాక్ చేరుకున్నప్పుడు స్వేచ్ఛగా శ్వాస తీసుకోగలిగానని సిడో తన బాధను చెప్పుకొచ్చారు.

## రౌడీషీటర్‌తో కారులో వెళ్లిన యువతి - తెల్లారేసరికి బ్రెయిన్ డెడ్

మొదటి పేజి తరువాయి

ఆదివారం తెల్లారేసరికి బ్రెయిన్ డెడ్ గా ఆసుపత్రిలో ప్రత్యక్షం అయ్యింది. యువతిని నవీన్ అనే రౌడీ షీటర్ కారులో తీసుకెళ్లినట్లు స్థానికులు అంటున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న కూతురును చూసి యువతి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కూతురుని బతికించుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఆమెకు ప్రస్తుతం గుంటూరు జీజీహెచ్ లో చికిత్స అందిస్తున్నారు.గుంటూరు జిల్లా తెనాలికి చెందిన మధిర సహన అనే యువతి స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. అయితే కొల్లిపర మండలం వల్లభాపురానికి చెందిన నవీన్ అనే రౌడీ షీటర్ శనివారం సాయంత్రం సహనను కారులో తీసుకెళ్లాడు. కొన్ని గంటల తర్వాత అపస్మారక స్థితిలో ఉన్న సహనను తెనాలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకొచ్చి జాయిన్ చేశాడు. అనంతరం సహన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, ఆసుపత్రిలో చేర్చిన విషయం చెప్పాడు. ఏం జరిగిందని ప్రశ్నిస్తే... ఆ విషయం చెప్పకుండా అక్కడ్నుంచి పరారయ్యాడు.తమ కుమార్తెకు ఏం జరిగిందో తెలియక ఆందోళన చెందుతూ ఆమె తల్లిదండ్రులు ప్రైవేట్ ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. ఆసుపత్రికి తీసుకొచ్చే సమయానికి సహన అపస్మారకస్థితిలో ఉందని, పరీక్షిస్తే బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలిసి సహన తల్లిదండ్రులు కన్నీటిపర్యంతం అయ్యారు.ఎలాగైన తమ బిడ్డను రక్షించాలని వైద్యులను వేడుకోగా...తామేమీ చేయలేమని వైద్యులు తేల్చేశారు. దీంతో ఆమెను బతికించుకునేందుకు గుంటూరు, మంగళగిరిలోని పలు ఆసుపత్రులకు సహనను తీసుకెళ్లారు. తామేం చేయలేమని వైద్యులు చేతులెత్తేయడంతో... చేసేదేంలేక తెనాలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం గుంటూరు జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. దీంతో తమ బిడ్డ పరిస్థితికి కారణమైన రౌడీ షీటర్ నవీన్ ను కఠినంగా శిక్షించాలని సహన తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై బాధితురాలు సహన తల్లిదండ్రులు, బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రౌడీ షీటర్ నవీన్ యువతిని కారులో ఎక్కడికి తీసుకెళ్లాడు, ఏం జరిగింది. యువతికి బ్రెయిన్ డెడ్ ఎందుకు అయ్యిందనే పలు కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడు నవీన్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడు నవీన్ పై వల్లభాపురం పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఉన్నట్లు పోలీసులు దర్యాప్తులో తెలిసింది. అతడిపై ఉన్న కేసులు, ఇతర వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. అసలు సహన, రౌడీ షీటర్ కు ఉన్న సంబంధం ఏంటి? అతడితో కారులో ఎందుకు వెళ్లిందనే విషయాలను దర్యాప్తు చేస్తున్నారు.ఇటీవల కాలంలో ఏపీలో మహిళలపై వరుసగా దాడులు జరుగుతున్నాయి. శనివారం కడప జిల్లాలో ఇంటర్ విద్యార్థినిపై ఓ ప్రేమోన్మాది పెట్రోల్ పోసి నిప్పు పెట్టాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన యువతి చికిత్స పొందుతూ మరణించింది. యువతిని నిందితుడు చాలా రోజులుగా ప్రేమ పేరుతో వేధిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అతడికి ఇటీవల వివాహం అయినా... యువతిని వేధించేవాడని, చివరకి ఆమెను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు.

## వామ్మో.. రుషికొండ భవనాలకు నెలకు ఇంత కరెంట్ బిల్లు వస్తుందా..!

మొదటి పేజి తరువాయి



కానీ.. కరెంట్ బిల్లు మాత్రం లక్షల్లో వస్తోంది.గత ప్రభుత్వం విశాఖ దసమీపంలోని రుషికొండపై రూ.500 కోట్లతో భవనాలను నిర్మించింది. అయితే.. ప్రస్తుతం ఆ భవనాలు ఖాళీగా ఉంటున్నాయి. ఏ కార్యక్రమాల కోసం వాటిని వినియోగించడం లేదు. కొత్తగా నిర్మించిన ఐదు భవనాలు పర్యాటక అవసరాలకు ఉపయోగపడవని కూటమి నేతలు చెబుతున్నారు. కన్వెన్షన్ సెంటర్‌గా మార్చుకునే పరిస్థితి కూడా లేదని అంటున్నారు.ప్రభుత్వ కార్యకలాపాల కోసం వాడుకుందాం అనుకున్నా.. చాలా భారమవుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ భవనాల నిర్వహణ ప్రభుత్వానికి భారంగా మారిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ ఈ భవనాలను దేనికైనా వినియోగిస్తే కేవలం విద్యుత్ బిల్లులే నెలకు రూ.25 లక్షల వరకు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇంకా ఇతర నిర్వహణ ఖర్చులు ఎక్కువగానే ఉంటాయని అంటున్నారు.గతేడాది నవంబర్ నుంచి రుషికొండలోని భవనాలకు కరెంట్‌ను వాడుతున్నారు. అప్పటి నుంచి నెలకు సగటున రూ.7 లక్షల కరెంట్ బిల్లు వస్తోంది. అప్పటి నుంచి బిల్లులు చెల్లించలేదు. దీంతో ఇప్పటి వరకు దాదాపు రూ.85 లక్షల బకాయిలు ఉన్నాయి. కేవలం రాత్రిపూట విద్యుద్దీపాలు వెలిగించినందుకే ఈ స్థాయిలో కరెంట్ బిల్లు వచ్చిందని చెబుతున్నారు. పూర్తిస్థాయిలో వినియోగిస్తే.. ఇంకా ఎక్కువ వచ్చే అవకాశం ఉంది.ఐదు బ్లాకుల భవనాలను మొత్తం 1,48,413 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. చదరపు అడుగుకు సగటున రూ.30 వేలు ఖర్చు చేశారు. వీటిల్లో కొన్ని భవనాలకు మాత్రమే ఫర్నీచర్ సమకూర్చారు. అప్పటికే ఎన్నికలు వచ్చాయి. వైఎస్సార్సీపీ ఓడిపోవడంతో.. పెండింగ్ పనులు ఆగిపోయాయి. మిగిలిన ఫర్నీచర్ ఎప్పుడు సమకూరుస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.ప్రస్తుతం ఈ భవనాలకు తాళాలు వేసి ఉంచారు. కాపలా కోసం సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. 10 నెలలుగా నిర్వహణ సరిగా లేకపోవడంతో దుమ్ము పట్టేశాయి. కొన్ని పరికరాలు తుప్పు పట్టాయి. సముద్రాన్ని ఆనుకొని ఉండడంతో.. ఉప్పు నీటి గాలి ప్రభావం ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. దీని కారణంగా.. సరైన నిర్వహణ లేకపోతే ఫర్నీచర్ పాడైపోయే అవకాశం ఉందని అంటున్నారు.ఈ భవనాలను ప్రభుత్వం వినియోగించుకోవాలనే డిమాండ్ ఉంది. ఖాళీగా ఉంచేకంటే.. ఏదైనా సంస్థకు ఇచ్చినా ఆదాయం వస్తుందనే వాదన ఉంది. లేకపోతే.. ఈ భవనాల్లో వేసవి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించవచ్చని స్థానికులు చెబుతున్నారు. అప్పుడైనా నిర్వహణ సరిగా ఉండి.. ఫర్నీచర్ పాడైపోకుండా ఉంటుందని అంటున్నారు. అలా కూడా వీలు కాకపోతే.. పర్యాటకుల కోసం అయినా అందుబాటులోకి తీసుకురావాలని సూచిస్తున్నారు.

# నువ్వా మాట్లాడేది?

మొదటి పేజి తరువాయి

ట్విట్టర్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. 'రాష్ట్రంలో ఐదేళ్ల పాటు గంజాయి, డ్రగ్స్ వ్యాప్తి చేసి సొమ్ము చేసుకున్నావ్. ఊరికో ఉన్మాదిని పెంచి పోషించి ప్రజల మీదకు వదిలావ్. ఎర్రచందనం స్మగ్లర్లకు టికెట్లు ఇచ్చావ్. అలాంటి నువ్వు లా అండ్ ఆర్డర్, శాంతి భద్రతల గురించి మాట్లాడుతున్నావా.?.' అంటూ ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జగన్‌కు మంత్రి లోకేశ్ ప్రశ్నల వర్షం కురిపించారు.'1. నీ 5 ఏళ్ల పాలనలో 2,027 మంది మహిళలు దారుణ హత్యకు గురి కాగా.. 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారు. ఏనాడైనా, ఒక్క మహిళ దగ్గరకు వెళ్లి పరామర్శించావా ? కనీసం ఒక్కసారైనా ఖండించావా ? ఒక్కసారైనా సమీక్ష చేశావా?.2. నీ పాలనలో కోనసీమ జిల్లాలో 12 ఏళ్ల బాలికపైన ఐదుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. శ్రీకాకుళం జిల్లాలో 8 ఏళ్ల బాలికపై అత్యాచారం చేశారు. విజయవాడలో యువతిని 11 కత్తిపోట్లు పొడిచి చంపారు. నీ ఇంటి సమీపంలోని సీతానగరంలో యువతిపై అత్యాచారం జరిగితే కనీసం స్పందించలేదు. నీకు అసలు మాట్లాడే అర్హత ఉందా జగన్ ?.3. వైసీపీ 5 ఏళ్ల పాలనలో, నీ ముఠా మొత్తం ఎస్సీ, ఎస్టీలపై ఇష్టానుసారంగా దాడులకు తెగబడ్డారు. ఎస్సీలు 192 మంది, ఎస్టీలు 58 మంది హత్యకు గురయ్యారు. మైనార్టీలపైనా దాడులకు పాల్పడ్డారు. అబ్దుల్ సలాం కుటుంబ ఘటన కంటే ఘోరమైన సంఘటన రాష్ట్రంలో మరొకటి ఉంటుందా. నరసరావుపేటలో వక్ఫ్ ఆస్తులు కాపాడాలని కోరిన ఇబ్రహీంను నడిరోడ్డుపై చంపారు. పలమనేరులో మిస్బా అనే 10వ తరగతి విద్యార్థిని బాగా చదువుతుంది. వైసీపీ నేత కూతురు కంటే చదువులో ముందంజలో ఉందని వేధించడంతో ఆత్మహత్యకు పాల్పడింది. మైనారిటీ ఆడబిడ్డ కష్టపడి చదువుకోవడానికి కూడా స్వేచ్ఛ లేకుండా చేశారు. నువ్వు లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడుతున్నావా.?4. దిశ చట్టం అంటూ లేని



చట్టాన్ని ఉన్నట్లు ప్రచారం చేస్తున్నావ్. అందులో లోపాలున్నాయని కేంద్రం తిప్పి పంపితే, ఇక ఆ తర్వాత మళ్లీ దాని గురించి పట్టించుకోలేదు. లేని చట్టం పేరుతో పోలీస్ స్టేషన్లు పెట్టి యాప్ డౌన్లోడ్ చేయించారు. ఆడబిడ్డలపై అత్యాచారం చేస్తే దిశ చట్ట ప్రకారం ఉరిశిక్ష వేస్తామని చెప్పిన వ్యక్తి ఒక్కరికైనా వేశారా? ఎందుకీ అబద్ధపు బ్రతుకు జగన్ ?5. రాష్ట్రంలో జరికే ప్రతి నేరానికి, నువ్వు పెంచి పోషించిన గంజాయి మాఫియానే కారణం. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా మూలాలు ఏపీలోనే ఉండేలా నీ పాలన సాగింది. ఒక్కసారైనా గంజాయిపై సమీక్ష చేశావా ? మేము రాగానే, గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేయటానికి అనేక చర్యలు తీసుకుంటున్నాం.6. 2014-19 మధ్య రాష్ట్రంలో 14,770 ఆటోమేటిక్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. పోలీసులకు బాడీ వార్న్ కెమెరాలు పెడితే, నువ్వు రాగానే వాటిని మూల పడేసింది నిజం కాదా ? ఆటోమేటిక్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ విధానాన్ని నాశనం చేసింది నువ్వు కాదా? ఇవన్నీ నువ్వు , నీ పార్టీలో ఉండే క్రిమినల్స్ దొరక్కుండా ఉండటానికి, నువ్వు వేసిన ప్లాన్ కాదా.?7. కూటమి ప్రభుత్వం రాగానే, 5 ఏళ్ల పాటు నువ్వు సమాజంలో నాటిన విష భీజాలు పీకి పడేసే పనిలో ఉంది. 120 రోజుల్లోనే అనేక కార్య క్రమాలు తీసుకుని వచ్చాం. గంజాయిపై ముం దుగా దృష్టి పెట్టాం. గంజాయి మత్తులో జరుగుతున్న క్రైమ్స్‌పై ఉక్కుపాదం మోపు తున్నాం. ఏ ఘటన జరిగినా వెంటనే చర్యలు తీసు కుని, నేరం చేసిన వాడిని అరెస్ట్ చేస్తు న్నాం. కేసు తీవ్రతని బట్టి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తు న్నాం. సమాజంలో సైకోలని కంట్రోల్‌లో పెట్టటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అయినా కొన్ని దురదృష్టకర ఘటనలు జరుగుతున్నాయి. జరిగిన వెంటనే చర్యలు ఉంటున్నాయి. నీలాగా నిద్ర పోవటం లేదు. 8. సీమలో నువ్వు, నీ కుటుంబం పెంచి పోషించిన ఫ్యాక్షనిజం అణిచివేసిన చరిత్ర చంద్రబాబు ది. సొంత పార్టీ నేతలను కూడా ఉపేక్షించకుండా అరెస్ట్ చేసిన చరిత్ర ఆయనది. నువ్వు, నీ కుటుంబం రౌడీలని పెంచి పోషిస్తే, రౌడీ అనే పేరు వినబడటానికే భయపడేలా పీడీ యాక్ట్ పెట్టి శిక్షించింది చంద్రబాబు . తీవ్రవాదంపై పోరాడింది చంద్రబాబు ఇప్పుడు కూడా గత 5 ఏళ్లు నువ్వు పెంచి పోషించిన సైకోలని, రాష్ట్రం నుంచి తరిమి కొట్టి, సైకోల ఫ్రీ రాష్ట్రంగా చేసేది కూడా చంద్రబాబు .' అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కేటీఆర్ వర్సెస్ సీఎంఓ.. సియోల్ పర్యటనపై ట్వీట్ల యుద్ధం

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ అధికారులు, జర్నలిస్టులు ఉన్నారు. ఈ పర్యటనకు ఎంపిక చేసిన వారి వివరాలను ఇప్పటికే రాష్ట్ర సర్కారు వెల్లడించింది. సియోల్ సందర్శన కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. అయితే బీఆర్ఎస్ నేతలు ఈ పర్యటనను బాయ్‌కాట్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం తరపున నిపుణుల టీమ్‌ను సియోల్ సందర్శనకు పంపుతున్నందుకు శుభాకాంక్షలు తెలుపుతూ బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్(%ఖ= జం జమీ%) ఇవాళ మధ్యాహ్నం ట్వీట్ చేశారు. "నిపుణుల టీమ్‌లో పర్యావరణ వేత్తలు, హైడ్రాలజిస్టులు, ఇంజినీర్లు, బ్యూరోక్రాట్లు ఉన్నారు. వారంతా వెళ్లి సియోల్‌లో ఉన్న రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అధ్యయనం చేయనుండటం సంతోషకరమైన విషయమే. అయితే తప్పకుండా వాళ్లంతా తెలంగాణకు తిరిగొచ్చిన తర్వాత చాలా మంచి రిజల్ట్స్ చెబుతారు. రూ.1.50 లక్షల కోట్ల అంచనా వ్యయంతో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టడాన్ని సమర్థిస్తూ మాట్లాడుతారు" అని కేటీఆర్ విమర్శించారు.కేటీఆర్ విమర్శలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాసంబంధాల ముఖ్య అధికారిగా వ్యవహరిస్తున్న సీనియర్ జర్నలిస్టు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. "కేటీఆర్ చేసిన ట్వీట్ సీనియర్ జర్నలిస్టులను అవమానించేలా ఉంది. బీఆర్ఎస్ హయాంలో ఎన్నడు కూడా జర్నలిస్టులకు నిపుణులుగా గుర్తింపు దక్కలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సీనియర్ జర్నలిస్టులను కూడా నిపుణులుగా పరిగణించి సియోల్‌లోని రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అధ్యయనానికి పంపుతోంది. బీఆర్ఎస్ హయాంలో కనీసం ప్రగతి భవన్‌లోకి జర్నలిస్టులకు అనుమతులు ఈజీగా దొరికేవి కావు" అని బోరెడ్డి అయోధ్యరెడ్డి పేర్కొన్నారు. "జర్నలిజం బేసిక్స్‌పై కేటీఆర్‌కు అవగాహన లేదు. జర్నలిస్టును మాస్టర్ ఆఫ్ ఆల్ అంటారనే విషయం కేటీఆర్‌కు తెలియనట్టుంది. జర్నలిస్టులను ఉద్దేశించి కేటీఆర్ చులకనగా కామెంట్స్ చేయడం సరికాదు. ఇలా మాట్లాడినందుకు వెంటనే మీడియాకు క్షమాపణలు చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

## ఏపీలో విషాదం.. పెట్రోల్ దాడికి గురైన ఇంటర్ విద్యార్థిని మృతి

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో విఘ్నేష్ (20) అనే యువకుడు ప్రేమ పేరుతో ఆమెను వేధింపులకు గురి చేశాడు. శనివారం బాలికను సెంచరీ ఫ్లైఉడ్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి మాట్లాడదామని పిలిపించి పెట్రోల్ పోసి నిప్పంటించి పరారయ్యాడు. హైవేపై తీవ్రంగా గాయపడిన విద్యార్థినిని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అంతేకాకుండ కడప రిమ్స్‌కు తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బద్వేల్ గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కూడా మొదలు పెట్టారు.ప్రేమ పేరుతో తమ కుమార్తెను విఘ్నేష్ వేధిస్తున్నాడని, 8వ తరగతి నుంచే విఘ్నేష్ వేధించేవాడని అతనికి వివాహమైనా తమ కుమార్తె వెంట పడేవాడని బాలిక తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు. ఈ ఘటనపై ఎస్పీ స్పందిస్తూ.. బాధిత విద్యార్థినికి 80 శాతం గాయాలయ్యాయని, ప్రస్తుతం ఆమెను కడప రిమ్స్‌లో చేర్పించి చికిత్స కొనసాగిస్తున్నామని తెలిపారు. చిన్నప్పటి నుంచే ఇద్దరికీ పరిచయం ఉందని, ఇద్దరూ ఒక ప్రాంతానికి చెందిన వారేనని ఎస్పీ వివరించారు. తనను కలవాలని విద్యార్థినికి విఘ్నేష్ ఫోన్ చేశాడని, కలవకపోతే చనిపోతానని బెదిరించాడని అన్నారు.ఇద్దరూ పీపీకుంట చెక్‌పోస్ట్ సమీపంలోని ముళ్ల పొదల్లోకి వెళ్లాక విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించి విఘ్నేష్ పరారయ్యాడని అన్నారు. నిందితుడి ఆచూకీ కోసం 4 బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ హర్షవర్ధన్ వివరించారు. అయితే శనివారం రాత్రి నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే దురదృష్టవశాత్తు బాలిక ఆదివాం ఉదయం మృతిచెందింది. సీఎం చంద్రబాబు కూడా ఈ ఘటనపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బాలిక కుటుంబానికి న్యాయం జరగాలని అధికారులను ఆదేశించారు.

## ఏపీ ప్రజలకు దీపావళి కానుక..

మొదటి పేజి తరువాయి

వీరికి ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తే రూ.3640 కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు.'దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభం అవుతుంది. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. కేబినెట్ భేటీలో పథకానికి ఆమోదం తెలుపుతాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు నెరవేరుస్తున్నాం. పారదర్శక పాలన అందిస్తాం' అని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.మరోవైపు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంపై కసరత్తు దాదాపు కొలిక్కి వచ్చింది. జిల్లాల్లో ఎంతమంది లబ్దిదారులు ఉన్నారో, ఎన్ని గ్యాస్ సిలిండర్లు అవసరమో అధికారులు లెక్కలేస్తున్నారు. కూటమి పార్టీల ఎన్నికల హామీలు సూపర్ సిక్స్‌లో 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఒకటి. ఈ పథకాన్ని దీపావళి నుంచి ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఈ పథకం కింద లబ్దిదారులకు ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తారు. ఒక్కో సిలిండర్ ధర రూ.837గా ఉండగా.. ఏటా రూ.2,511 ఆదా అవుతుంది.సీఎం చంద్రబాబు ప్రకటనతో.. పౌరసరఫరాల శాఖ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. దీపం, ఉజ్వల పథకం, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద కనెక్షన్లు ఉన్న 75 లక్షల మందికే ఈ పథకం అమలు చేస్తే ఏడాదికి రూ.1,763 కోట్లు ఖర్చు అవుతుందని లెక్కకడుతున్నారు. ఏటా ఎంత వ్యయం అవుతుంది, ఇతర రాష్ట్రాల్లో ఈ తరహా పథకాల అమలుపై పౌరసరఫరాల శాఖ అధ్యయనం చేసి నివేదిక సిద్ధం చేస్తుంది. ఈ అంశంపై మంత్రుల కమిటీ భేటీ అయ్యి.. సీఎంకు పలు సిఫారసులు చేయనున్నారు.

## 'యురేనియం' రేడియేషన్ భయాలు.. కప్పట్రాళ్లలో కలవరం




కర్నూల్ : కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలో ఇప్పుడు 'యురేనియం'పై చర్చ మొదలైంది. ఆ గ్రామం శివారులోని అడవుల్లో శాస్త్రవేత్తలు గుర్తించిన యురేనియం నిక్షేపాలపై ఈ డిస్కషన్ నడుస్తోంది. వాస్తవానికి నాలుగేళ్ల క్రితమే కప్పట్రాళ్ల అడవుల్లో యురేనియం నిక్షేపాలను నిర్ధారించారు. అయితే ఈ అడవుల్లోని ఏయే ఏరియాల్లో యురేనియం నిక్షేపాలు ఎంతమేర ఉన్నాయి ? వాటి నాణ్యత ఎంత ? తవ్వకాలు జరిపితే ఖర్చులు గిట్టుబాటు అవుతాయా ? అనే అంశాలను తెలుసుకోవడానికి త్వరలోనే ఆటమిక్ మినరల్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లొరేషన్ అండ్ రీసెర్చ్ (ఏఎండీ) సంస్థ సర్వే చేయబోతోంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. కప్పట్రాళ్ల అడవుల విస్తీర్ణం 468 హెక్టార్లు కాగా, సర్వేలో భాగంగా 6.80 హెక్టార్లలో 68 చోట్ల తవ్వకాలు చేపట్టనున్నారు. 4 అంగుళాల వ్యాసం ఉండే చిన్నపాటి 'బోర్‌హోల్స్' చేసి యురేనియం శాంపిల్స్‌ను సేకరిస్తారు. వీటిని టెస్టింగ్ చేయించి, నాణ్యతను గుర్తించి కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవడానికి మరో రెండు నుంచి మూడేళ్లు పట్టొచ్చు. యురేనియం నిక్షేపాలు పెద్దమొత్తంలో ఉంటేనే.. ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత ఇక్కడ మైనింగ్‌కు అనుమతులు లభిస్తాయి.కప్పట్రాళ్ల అడవుల చుట్టూ కప్పట్రాళ్ల, జిల్లేదుగుడకల, పి.కోటకొండ, మాదాపురం, చెల్లెలచెలిమి, గుండ్లకొండ అనే గ్రామాలు ఉన్నాయి. వీటి పరిధిలో నివసిస్తున్న దాదాపు 20వేలమంది ప్రజల్లో కొంత ఆందోళన వ్యక్తమవుతోంది. యురేనియం మైనింగ్‌కు ఒకవేళ అనుమతులు లభిస్తే తమను వేరే ప్రాంతాలకు తరలిస్తారేమో అని వారు ఆందోళనకు గురవుతున్నారు. యురేనియం శాంపిల్స్ సేకరణ కోసం తవ్వే బోర్‌హోల్స్ నుంచి రేడియేషన్ వెలువడుతుందనే భయం కూడా వారికి పట్టుకుంది. అయితే ఈవిషయాన్ని అధికార వర్గాలు ఖండిస్తున్నాయి. కేవలం నాలుగు అంగుళాల వ్యాసంతోనే భూమిలోపలికి రంధ్రాలు వేస్తారని చెబుతున్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు..

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు పటిష్ట భద్రత నడుమ టీజీపీఎస్సీ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇలా తొలిరోజు ప్రశాంతంగా పరీక్షలను ప్రారంభించారు. గ్రూప్ 1 మెయిన్స్ మొత్తం 7 పేపర్లకు జరుగుతాయి. నేడు తొలి పరీక్ష జరుగుతుంది. ఇంకా మిగిలిన ఆరు పేపర్లకు రేపట్నుంచి ఆయా తేదీల్లో పరీక్షలు జరుగుతాయి. గత కొంత కాలంగా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలంటూ అభ్యర్థులు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఇక గ్రూప్ 1 అభ్యర్థులకు సుప్రీంకోర్టులో కూడా నిరాశే ఎదురైంది. పరీక్షకు అంతా సిద్ధమైన సమయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. పరీక్ష వాయిదా వేయాలన్న మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. ప్రస్తుతం ఈ కేసు హైకోర్టులో ఉంది కాబట్టి.. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసిందన్న సుప్రీంకోర్టు.. తెలంగాణ హైకోర్టులోనే విచారణ జరపాలని ఆదేశించింది. ఫలితాల వెల్లడికి ముందే తుది తీర్పు ఇవ్వాలని సూచించింది.

### గ్రూప్ 1 అభ్యర్థులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు

తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని, ఈ పరీక్షలో విజయం సాధించి తెలంగాణ పునర్నిర్మాణంలో.. భాగస్వాములు కావాలని కోరుకుంటున్నానని సీఎం రేవంత్ అన్నారు. కాగా మొత్తం 563 గ్రూప్ 1 ఖాళీల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే.

## అక్టోబరు 24, 25 తేదీల్లో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి

తుపానుగా మారే అవకాశం ఉందని వివరించింది. ఈ తుపాను వాయవ్య దిశగా పయనిస్తుందని, అక్టోబరు 24 ఉదయం ఒడిశా-బెంగాల్ తీరాలకు అనుకుని ఉన్న వాయవ్య బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. దీని ప్రభావంతో అక్టోబరు 24, 25 తేదీల్లో ఉత్తరాంధ్రలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడనం కారణంగా సముద్రం అలజడిగా ఉంటుందని... అక్టోబరు 22 నుంచి 25 వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని, సముద్రంలో ఇప్పటికే వేటకు వెళ్లిన వారు వెంటనే తీరానికి చేరుకోవాలని ఏపీఎస్డీఎంఏ స్పష్టం చేసింది. ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ సూచించారు.

# మూడో ప్రపంచ యుద్ధం -ఇండియాకు జలగండం..!!

మొదటి పేజి తరువాయి




అవసరమని సూచించింది. అయితే, ఈ సూచనలు పాటించకముందే నీరు నిండుకుపోతుందని తాజాగా ఓ నివేదిక సంచలన విషయాలను బయటపెట్టింది. సమయం దాటి పోయాము. నీటి చక్రం ఆగిపోయిందంటూ భయంకరమైన నిజాన్ని వెల్లడించింది."మానవ చరిత్రలో మొట్టమొదటిసారిగా" హైడ్రోలాజికల్ సైకిల్ సమతుల్యత లేకుండా పోయిందని తాజాగా ఓ నివేదిక వెల్లడించింది. దీని ప్రకారం, త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలూ నీటి విపత్తుకు చేరువలో ఉన్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా, భారత్, చైనా, యూరప్‌లోని కొన్ని ప్రాంతాలు ఇందులో తీవ్రంగా ప్రభావితం అవుతున్నట్లు నివేదిక వెల్లడించింది. ఈ దేశాలు అధిక జనాభా, వ్యవసాయ సాంద్రత కలిగిన ప్రాంతాలు కాబట్టి, ఇక్కడ నీటి సంక్షోభం మరింత దారుణంగా ఉంటుందని పరిశోధకులు వెల్లడించారు. గ్లోబల్ కమీషన్ ఆన్ ది ఎకనామిక్స్ ఆఫ్ వాటర్.. అక్టోబర్ 16న ప్రచురించిన నివేదికలో ఈ సంచలన విషయాన్ని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా అగ్రదేశాల ఆర్థిక విధానాలు, చాలా ముఖ్యమైన మంచినీటి వనరులను విస్మరించాయని నివేదిక వెలుగులోకి తెచ్చింది. మన నేలలు, వృక్షసంపదలో నిల్వ చేయబడే "గ్రీన్ వాటర్" తీవ్రంగా ఒత్తిడి గురౌతుందనీ.. దీని వల్ల, ప్రపంచ నీటి చక్రం ఆగిపోతుందని నివేదిక పేర్కొంది.గ్రీన్ వాటర్ అనేది మట్టిలో నిల్వ చేయబడిన నీరు. ఇది మొక్కల పెరుగుదలకు ఉపయోగపడటానికి అందుబాటులో ఉంటుంది. ఇది ఆహారం, ఫైబర్, కలప, బయోఎనర్జీ, ఫీడ్‌ను ఉత్పత్తి చేయడానికి నీటికి ప్రాథమిక వనరుగా ఉంటుంది. అలాంటి, నీరు ఇప్పుడు మట్టానికి ఆవిరిపోతుందని నివేదికలో వెల్లడించారు. మల్చింగ్, కాంటౌర్ క్రాపింగ్, నేల, నీటి సంరక్షణ, ప్రవాహాన్ని నియంత్రించడం, భూగర్భజలాల పునరుద్ధరణను ప్రోత్సహించడం వంటివి గ్రీన్ వాటర్నినిర్వహించే విధానాలు. ఇక, ఈ గ్రీన్ వాటర్ ప్రవాహం గ్రీన్ వాటర్ ఫుట్‌ప్రింట్ అంటారు. ఈ గ్రీన్ వాటర్ ఫుట్ ప్రింట్‌కు ప్రధాన ఆధారాన్ని గమనిస్తే.. 58% పంట ఉత్పత్తి, 30% పశువుల మేత, 9% కలప ద్వారా ఉత్పత్తి అవుతుంటే.. 3% పట్టణ ప్రాంతాలతో వస్తుంది.ఇక, మరో రకం నీరు "బ్లూ వాటర్", అంటే సరస్సులు, నదులు, జలాశయాలు, రిజర్వాయర్లు నుండి వచ్చే నీరు. ఇది త్రాగడానికి తగినంత శుభ్రంగా ఉంటుంది. గృహ అవసరాలకు, వ్యాపారాల్లో ఉపయోగించవచ్చు. ఇంకొకటి, "గ్రే వాటర్". ఇది ఉపయోగించిన నీరు. ఇది మలినాలతో నిండి ఉంటుంది. చేతులు కడుక్కోవడం, కూరగాయలు శుభ్రం చేయడం, పారిశ్రామిక కార్యకలాపాల ద్వారా వస్తుంది. గ్రీన్ వాటర్ అనేది బ్లూ వాటర్, గ్రే వాటర్ కంటే భిన్నంగా ఉంటుంది. అయితే, రాను రానూ మనుషులు గ్రీన్ వాటర్‌ని విపరీతంగా నాశనం చేస్తూ.. బ్లూ వాటర్‌ని తీవ్రంగా కాలుష్యానికి గురిచేస్తూ.. సహజంగా వచ్చే నీటిని గ్రే వాటర్‌లా మారుస్తున్నారని పరిశోధకులు వాపోయారు. దీని వల్ల, జీవనానికి ఉపయోగపడే నీరు తగ్గిపోయి, నిరుపయోగమైన నీరు భూమిని మరింత విషపూరితంగా మారుస్తుందని పేర్కొన్నారు.ఇక, ఈ నీటి చక్రాలు ఇప్పుడు తీవ్రంగా దెబ్బతింటున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. అందుకే, నీటి వనరులను ప్రపంచ ఉమ్మడి ప్రయోజనంగా మార్చాలని, తాజా నివేదిక ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. ఇలా నీటి చక్రంలో ఏర్పడే ఒత్తిడి వల్ల అధిక జన సాంద్రత ఉన్న ప్రాంతాల నుండి అధిక స్థాయి నీటిపారుదల ఉన్న ప్రాంతాల వరకు.. భూమి ఉపరితలంపైన, దిగువన నిల్వ చేయబడిన మొత్తం నీరు అస్థిరంగా ఉందని పరిశోధకులు తెలియజేశారు. అధిక జనాభా, ఆర్థిక కార్యకలాపాలు కేంద్రీకృతమైన ప్రాంతాలు, పంటలు పండే ప్రాంతాల్లో నీరు క్షీణిస్తోంది అని నివేదిక చెబుతోంది. దీని వల్ల, వాయువ్య భారతదేశం, ఈశాన్య చైనా, దక్షిణ-తూర్పు ఐరోపా వంటి అధిక జనాభా సాంద్రత ఉన్న హాట్‌స్పాట్‌లు తీవ్రమైన ప్రమాదంలో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నివేదిక ప్రకారం.. ప్రపంచ జనాభాలో 10% మంది అత్యంత పేదలు.. తమ వార్షిక వర్షపాతంలో 70% పైగా భూమి ఆధారిత వనరులపై ఆధారపడుతున్నారు. అటవీ నిర్మూలన వల్ల మరింత ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. దీనికి తోడు, నీటిపారుదల ఎక్కువగా ఉన్న ప్రాంతాలు కూడా తరచుగా నీటి నిల్వలో గణనీయమైన క్షీణతను చూస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఈ క్షీణత రేటు రెండింతలు వేగంగా, ఎక్కువగా ఉంటుంది. ఈ పోకడలు ఇలాగే కొనసాగడం వల్ల, నీటి నిల్వ భారీగా తగ్గిపోయింది. ఇది నీటిపారుదలని అసాధ్యం చేస్తోంది. దీని వల్ల, ప్రపంచ తృణధాన్యాల ఉత్పత్తిలో 23% తగ్గుదలకు దారితీయవచ్చని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక, ప్రపంచవ్యాప్తంగా నీటి నిర్వహణ, దశాబ్దాలుగా ఈ పరిస్థితిని తక్కువగా అంచనా వేసినట్లు నివేదిక వెల్లడించింది. ప్రపంచానికి అత్యంత అవసరమైన ఈ నీటికి సంబంధించిన కొత్త ఆర్థిక వనరులు అవసరమని పిలుపునిచ్చింది. ముందుగా, నీటి ప్రవాహ చక్రం ప్రపంచానికి సాధారణ ప్రయోజనంగా గుర్తించాలని సూచిందిం. మనం చూసే నీరు, వాతావరణ తేమ ప్రవాహం రెండూ ప్రపంచ దేశాలు, ప్రాంతాలను కలుపుతుందని అర్థం చేసుకోవాలని అన్నారు. అలాగే, నీటి చక్రం అనేది వాతావరణ మార్పులతో లోతుగా అనుసంధానించబడి ఉందనీ.. ఇది దెబ్బతింటే జీవవైవిధ్యం కోల్పోతామని హెచ్చరించారు. వాస్తవంగా, ఇది అన్ని రకాలకుగా మనిషి జీవితంపై ప్రభావం చూపుతుందని నివేదిక పేర్కొంది. అందుకే, రోజువారీ జీవితంలో నీటి అవసరాలను గుర్తించాలనీ%ా% తగినంత నీరు మాత్రమే వాడాలని సూచించారు. అలా చేయడం వల్ల సహజంగా ఏర్పడే నీటి శాతం పెరిగి, అది భూమిని సుభిక్షంగా ఉంచుతుందని తెలిపారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో ఎం.ఎస్.ఎస్ సాయిరాం పేరు నమోదు




విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో – షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్): కళా వేదిక, అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు.. సంయుక్త నిర్వహణలో ప్రతిష్టాత్మకంగా పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కన్వెన్షన్ హాలు నందు అక్టోబర్ 19,20 తేదీలలో నిర్వహించినప్రపంచ తెలుగు కళా జాతర కార్యక్రమంలో సంగీత సాహిత్యాలలో మంచి ప్రతిభను కనబరిచినందుకు అభినందిస్తూ తెలుగు



సాహితీ కళారంగ చరిత్రలో 24 గంటల 24 నిమిషాలు నిర్విరామంగా నిర్వహించిన రికార్డుగా గుర్తించి అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్, తానా బుక్ ఆఫ్ రికార్డ్ (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ) బుక్ ఆఫ్ రికార్డులలో ఎం.ఎస్. ఎస్.సాయిరాం పేరును నమోదు చేస్తున్నట్లుగా ధ్రువీకరిస్తూ కళా వేదిక ఆధ్వర్యంలో కత్తిమండ ప్రతాప్ సి. ఐ. ఓ. కళావేదిక కార్యదర్శి డా. టి.పార్థసారథి, అంతర్జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి చేతులు మీదుగా జ్ఞాపిక సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించడం జరిగినది అని ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు. సాయిరాం పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు. గతంలో ఈయన తెలుగు భాష సంరక్షణ కోసం సామాజిక స్పృహ కలిగించే అనేక రచనలు చేయడం, జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్. హారిక, డాక్టర్ జయశ్రీ కరిష్మా ఆప్తాల్మిక్ ఆఫీసర్ వి వెంకట్రావు, పి.హెచ్.ఎన్. జానకిరామన్, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్ కుమార్ సూపర్వైజర్స్ పి. వి.రత్నం, ఎం సతీష్, తదితరులు అభినందనలు తెలియజేశారు.

## కౌలు రైతులను ఆదరించండి! అధికారికి వినతి పత్రం!!



టంగుటూరు, రిపోర్టర్ వెంకటేశ్వర్లు – (శుభోదయం న్యూస్) : కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంట రుణాలు రైతు భరోసా ఇవ్వాలని కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై మండల పరిధిలోని కొణిజేడు గ్రామంలో వ్యవసాయ అధికారి కే సౌమ్యకు మంగళవారం వినతిపత్రం సమర్పించడం జరిగింది. 2011 కౌలు రైతు చట్టాన్ని అమలు చేయాలని ఆ క్రమంలో రైతులకు గుర్తింపు కార్డులు అందేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా రైతులకు రాయితీలు ఇవ్వాలని పంటల బీమా పంట నష్టపరిహారం వారి పేరు మీదే ఇవ్వాలన్నారు. విత్తన ధరల విషయంలో ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా ధరలను నిర్ధారించి సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా ఈ సీజన్లో కౌలు రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టంగుటూరు మండల కన్వీనర్ వి మోజెస్ మీరస్ శ్రీనివాసరావు కోటయ్య తదితర పార్టీ శ్రేణులు ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

## పలుచోట్ల "పొలం పిలుస్తుంది" కార్యక్రమం!



టంగుటూరు మండల రిపోర్టర్ – వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) :- టంగుటూరు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నిడమనూరు పొందూరు గ్రామంల్లో మంగళవారం 'పొలం పిస్తుంది' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టంగుటూరు మండల తాసిల్దార్ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి జి స్వర్ణలత మాట్లాడుతూ శనగ విత్తన శుద్ధి ట్రైకోడెర్మా విరిడి అనే జీవ సిలింద్ర నాసినితో 1 కిలో విత్తనానికి 8 నుండి 10 గ్రాముల విరిడితో శుద్ధి చేసుకుని విత్తనాలు నాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలకు సంబంధించిన సుభాషిని వేణుమని కవిత తదితరులు వారి సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి జూనియర్ ఖోఖో పోటీలకు ఒప్పిచర్ల విద్యార్థులు ఎంపిక



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్) : ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత శనివారం గుంటూరులోని నల్లపాడు పాలిటెక్నికల్ కాలేజీ గ్రౌండ్ లో ఉమ్మడి గుంటూరు జిల్లా జూనియర్ బాల బాలికల ఖోఖో జట్ల ఎంపికలు జరిగాయి.ఇందులో భాగంగా కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన రాంపాటి. నాగ శ్రీలక్ష్మి, పాశం. శివ మణి లు ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికల ఖోఖో జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు విజయ లలిత తెలిపారు.వీరు ఈ నెల 25 నుండి 27 వరకు చిత్తూరు జిల్లా కాణిపాకంలో జరిగే అంతర జిల్లాల జూనియర్ ఖోఖో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్న రత్తయ్య తెలియజేశారు.ఎంపికైన క్రీడాకారులకు మంగళవారం పాఠశాల అభినందన సభలో ఉపాధ్యాయులు ఆషా, దుర్గాదేవి, నిర్మలా, రామాదేవి హనుమంతురావు,అబ్దుల్ రఫి, అంజిరెడ్డి, బలరాం, సునీత, సీతమహాలక్ష్మి, సంధ్యాలు మరియు గ్రామస్థులు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

## టపాసుల దుకాణాలకు స్థలం పరిశీలించిన గుడ్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.మంగారావు



లింగసముద్రం – రిపోర్టర్ సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రంలో కెనరా బ్యాంకు వెనుక స్థలాన్ని పరిశీలించినటువంటి గుడ్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. మంగారావు ఎస్సై ఎస్.కె షేక్ మెహబూబ్ సుభాని ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ షాపు నిర్వహించే యజమానులు తప్పనిసరిగా లైసెన్సు పొంది నియమాలు పాటించాలని గ్రామ ప్రజలు కూడా దీపావళిని జాగ్రత్తగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పెద్దవారు మరియు చిన్న పిల్లలు జాగ్రత్తగా పండగ జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు వారు మరియు షాపు యజమానులు పాల్గొన్నారు.

# ప్రజల రక్తం పీలుస్తున్న ప్రైవేటు వైద్యశాలలు, రక్త పరీక్ష కేంద్రాలు





పుల్లలచెరువు, మండలం రిపోర్టర్ – లక్ష్మణ్ (శుభోదయం న్యూస్): పుల్లలచెరువు మండలం కేంద్రంలో ప్రజారోగ్యం కోసంప్రభుత్వం ప్రతి ఏటా బడ్జెట్లో వేల కోట్ల రూపాయలు నిధులు కేటయిస్తున్నా క్షేత్రస్థాయి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందటం లేదు.

### ప్రైవేటు క్లీనిక్‌లు కళకళ.. పిహెచ్‌సిలు వెలవెల

పుల్లలచెరువు కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ముటుకుల గ్రామంలో ఆరోగ్య కేంద్రం ఉండగా మండలంలో చుట్టుపక్కల గ్రామాలలో మాత్రం ప్రైవేట్ క్లీనిక్ లు, రక్త పరీక్ష కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి ప్రజల దగ్గర ధనాన్ని దోమలు రక్తం పిలుస్తునట్లు పిలుస్తున్నారు. గ్రామీన ప్రాంతాల్లో సాధారణ జలుబు, జ్వరం,దగ్గులాంటి వాటికి రోగులు ఆర్ఎంపీ వైద్యులను ఆశ్రయించటంతో గ్రామాల్లో నానాటికీ ప్రైవేట్ క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఒక్కో గ్రామం నుంచి రోజుకు ఒకరు లేదా ఇద్దరు రోగులు కూడా వైద్య సేవలకు వెళ్లటం లేదంటే ప్రభుత్వ ఆసుపత్రుల పై రోగులకు నమ్మకం ఎంతుందో అర్థమవుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ వైద్యులకు డిమాండ్ అంతకంతకు పెరుగుతూవస్తుందనటానికీ ఒక్కో గ్రామంలో ఇద్దరు, ముగ్గురు ఆర్ఎంపీ వైద్యులు ప్రైవేట్ క్లినిక్ లు నిర్వహిస్తున్నారు. తెలిసీ తెలియని వైద్యంతో రోగులకు అందిస్తున్న వైద్యం ఒక్కోసారి వికటించి మృత్యువాత పడే అవకాశం ఉంటుందంటున్నారు.

### పుట్టగుడుగుల్లా ప్రైవేటు ల్యాబ్‌లు

కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు, వాటికి అనుబంధంగా ఉన్న ల్యాబ్ నిర్వాహకులు రోగులను పీల్చి పిప్పిచేస్తున్నారు. చిన్న ఆరోగ్య సమస్యతో ప్రైవేటు ఆసుపత్రికి వెళితే రోగుల బలహీనతలను సొమ్ము చేసుకుంటున్నారు.ధనార్జనే ధ్యేయంగా ఆరోగ్య సమస్యలపై లేనిపోని అపోహలు రేకెత్తిస్తూ అన్ని రకాల రక్త పరీక్షలు చేయిస్తూ జేబులు ఖాళీ చేస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న ల్యాబ్‌ల్లో పరీక్షలు చేయించుకోకపోతే వైద్యులు తిరస్కరిస్తూ వాటిలో తప్పులు లేకపోయినా తప్పులు చూపిస్తూ ఇక్కడే చేయించుకోవాలని ఒత్తిడి చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పుల్లలచెరువు ప్రాంతాల్లో అధికంగా ప్రభుత్వ అనుమతులు లేని చిన్న పాటి ప్రైవేటు వైద్యశాలలు ఉన్నాయి. ఇక్కడ వైద్యుడు ఎంత చెబితే అంత అన్నట్లు జరుగుతుంది. చాలా చోట్ల అనధికారిక రక్త పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. అనుమతులు లేకపోయినా అధికారుల సహకారంతో కేంద్రాలు కొనసాగుతున్నాయి. నిర్వహిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న ల్యాబ్‌ల్లో టెక్నీషియన్‌లకు సరైన అర్హత లేకపోయినా వైద్యులు వారివద్దే పరీక్షలు చేయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇకనైనా ప్రజల ఆరోగ్యంతో చెలగాటంమాడుతూ వారిని నిలువునా దోచుకుంటున్న




కేవలం నిర్వాహకులు ఆయా ల్యాబ్‌ల్లో ఆరు నెలలు మాత్రమే పనిచేసి ఇతర ప్రాంతాల్లో కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. చాలా చోట్ల సహాయకులుగా చేరిన వారే రోగ నిర్ధారణపై పరీక్షలు ల్యాబ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే వారికి సహకరించే వైద్యులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఒప్పిచర్ల మీసేవ పై టీడీపీ నేతల ఫిర్యాదు...




కారంపూడి, మండలం రిపోర్టర్ – కె సాగర్ (శుభోదయం న్యూస్): ఒప్పిచర్ల గ్రామానికి చెందిన మీసేవ కేంద్రాన్ని మండల కేంద్రమైన కారంపూడి లో నిర్వహించడంపై టిడిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు పంగులూరి.అంజయ్య, చప్పిడి రాము, గోరంట్ల నాగేశ్వరావు శెట్టి శంకర్ లు కలిసి కారంపూడి తహసీల్దార్ కార్యాలయంలో ఒప్పిచర్ల మీ సేవ కేంద్రానికి సంబంధించి మంగళవారం తాహసిల్దార్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు తాహసిల్దార్ తో మాట్లాడుతూ ఒప్పిచర్ల గ్రామానికి చెందిన మీసేవ కేంద్రాన్ని ఒప్పిచర్ల గ్రామంలో ఏర్పాటు చేయించాలని ఆయనకు విన్నవించుకున్నారు. ఆ గ్రామానికి చెందిన మీ సేవ కేంద్రాన్ని కారంపూడిలో నిర్వహించడంతో ఒప్పిచర్ల గ్రామ ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. ఒప్పిచర్ల మీసేవ కేంద్రాన్ని తీసుకొచ్చి కారంపూడి పట్టణంలో నిర్వహిస్తూ మండల ప్రజల వద్ద మండలంలో విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ అతనిపై చాలా ఫిర్యాదులు ఉన్నాయని టిడిపి నేతలు అన్నారు. మండలంలోని ప్రజలకు మాయమాటలు చెప్పి తాహసిల్దార్ కార్యాలయంలోని కొంతమంది ఉద్యోగుల ద్వారా భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో అనేక ఆరోపణలు ఉన్న వైసీపీ ప్రభుత్వం అండదండలతో పట్టణంలో మీ సేవ నిర్వహిస్తూ తను ఇష్టం వచ్చినట్లు చలామణి చేశారని టిడిపి నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ఒప్పిచర్ల గ్రామానికి చెందిన మీ సేవ కేంద్రాన్ని ఆ గ్రామంలోనే నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్




లింగసముద్రం, రిపోర్టర్ సురేష్ (శుభోదయం న్యూస్ ):లింగసముద్రంలోని తిమ్మారెడ్డి పాలెం మోడల్ స్కూల్ విద్యార్థులు ఒకేషనల్ ఐటి సబ్జెక్టులో భాగంగా ఇండస్ట్రియల్ విజిట్ ఎర్ర రెడ్డి పాలెం సచివాలయం నందు నిర్వహించడం జరిగింది. సచివాలయం నందు ఉండేటువంటి సేవలు గురించి అక్కడ ఉన్నటువంటి అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది ఇందులో భాగంగా ప్రిన్సిపల్ షేక్ మహబూబ్ హాపథర్ వైస్ ప్రిన్సిపల్ బోస్ బాబు సి ఆర్ పి వై.రాము ఒకేషనల్ ట్రైనర్స్ ఎం పాండురంగయ్య మరియు టీ.కిరణ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి - సంక్షేమమే మా లక్ష్యం!- మంత్రి డోల వెల్లడి



టంగుటూరు రిపోర్టర్ వెంకటేశ్వర్లు – (శుభోదయం న్యూస్) :- అభివృద్ధి సంక్షేమమే తమ కూటమి లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఒంగోలు జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదిక మీద పూర్తి చేస్తామని రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో మరింత అభివృద్ధి వైపు పయనిస్తామని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ కలెక్టర్ తమిమ్ అన్సరియా మరియు జిల్లా శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి






నంద్యాల, మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల మండలం మిట్నాల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాద రావు ఆధ్వర్యములో పొలంపిలుస్తోంది కార్యక్రమము నిర్వహించారు.వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం అమలు పరుస్తున్న పథకాలు గురించి రైతులకు వివరించారు.మిట్నల గ్రామంలో 25% సబ్సిడీ పై 150 క్వింటాల పప్పు శనగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఆ విత్తనాన్ని సద్వినియోగం చేసుకోవాలని,అలాగే శనగ విత్తుకునే ముందు 8గ్రాములు ట్రైకోడెర్మా విరిడి తో విత్తన శుద్ధి చేసుకోవాలని దీని ద్వారా శనగ లో ఎండు తెగులు అరికట్టవచ్చని తెలియచేశారు.వరి పంట లో అకు ముడత పురుగు ని గమనించడం జరిగింది నివారణ కొరకు సమగ్ర పోషకాల యాజమాన్యం గురించి సవివరంగా వివరించి రైతులు తదుపరి మినుము, మిరప పంటల లో సమగ్ర సస్య రక్షణ పద్ధతులు తెలపడమైనది పశుసంవర్ధక శాఖ వారు పశువులలో ముందుగా వచ్చే సీజనల్ వ్యాధులకి పశువులకు వ్యాపించకుండా టీకాలు వేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారిని మల్లీశ్వరి , మనిమోహన్ రెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బంది సుభాష్ చంద్ర బోస్ గ్రామ పెద్దలు, రైతు సోదరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది : ఏవో నీరజ





త్రిపురాంతకం, మండల రిపోర్టర్ – గుత్తా మూర్తేయ్య (శుభోదయం న్యూస్) : మండలంలోని మిట్టపాలెం రైతు సేవ కేంద్రం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి నీరజ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే యంత్ర పరికరాలు మరియు విత్తనాలపై సబ్సిడీ రాయితీ ఇస్తుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట పొలాలలో నీరు నిల్వ ఉంచకూడదని మరియు పైరు ఉరకలెత్తకుండా యూరియా పొటాస్ మెగ్నీషియం సల్ఫేట్ మరియు 19.19.19 ఎరువులను కలిపి పిచికారి చేయడం వలన పంటలు ఉరకెత్తకుండా మేలు జరుగుతుందని వివరించడం జరిగింది.అదేవిధంగా రైతు సేవ కేంద్రం నందు అందుబాటులో ఉండే ఎరువులను రైతులకు అందించడం జరుగుతుందని తెలియజేశారు. మిట్టపాలెం గ్రామంలో పంటలు ఏ దశలో ఉన్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు అడిగిన సమస్యలకు యజమాని పద్ధతులు పై అవగాహన కల్పించారు. పశుసంవర్ధక శాఖ శాఖలోని ఈవిధ పథకాల గురించి అధికారులు రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెడ్డా నారాయణమ్మ గ్రామ వ్యవసాయ సహాయకులు పశు వర్ధక సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ భీమా నాయక్, ఎస్ ఐ కిషోర్ బాబులను మర్యాదపూర్వకంగా కలిసిన పాములపాటి




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ శ్రీ నారాయణ స్వామి వారి చిత్రపటం,శేష వస్త్రం , ప్రసాదం అందజేసిన శ్రీశ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్. ఈ సందర్భంగా కార్తీక మాసంలో నారాయణస్వామి ని దర్శించుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, మాజీ ఎంపీటీసీ కోటిరెడ్డి, బివి కృష్ణమోహన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని పిల్లలకు ఆర్థిక సహాయం అందిస్తున్న దాతలు



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని మారెళ్ళ గ్రామంలో అనాధలుగా అయినటువంటి పిల్లలకు అండగా నిలుస్తున్న దాతలు దేవనకొండ మండలం నల్లచెలమల గ్రామ వాల్మీకులు 20,000 రూపాయలు బి కిష్టన్న, నరసింహుడు చెన్నకేశవులు, సుంకన్న. రాంపల్లి సాఫ్ట్వేర్ సర్వీస్ 5000, రాంపల్లి రవి బ్యాంక్ మేనేజర్ 5000, రామచంద్రుడు 5000, అనంతపురం ల్యాబ్ చంద్ర 500, హైదరాబాద్ మద్దికేర లక్ష్మన్న 1500, పత్తికొండ శంకర్ రెడ్డి 2500, నల్లబోతుల గంగాధర్ 3116, నరసింహుడు1000, చంద్రన్న 500, నాగేశ్వరరావు 1000 అనాధ అయినటువంటి పిల్లలకు అండగా నిలిచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఈ విధంగానే స్పందించాలని ఈ చిన్నారులకు అండగా నిలిచాలని తల్లిదండ్రులు లేని లోటు తీర్చాలని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరుతున్నాం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ వాల్మీకి అంజి, హెూసూర్ రామచంద్ర , మీసేవ రాముడు, దేవరఇంటి వెంకటరాముడు,గొల్ల రామయ్య, నక్క చెన్నకేశవులు, మంగలి సుధాకర్, పులగం గణ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.ఈ అనాధ పిల్లలకు సహాయం అందించే వాళ్ళు 9949081540 ఈ నెంబర్ ద్వారా సమాచారం తీసుకుని గ్రామానికి వచ్చి చిన్నారులకు ఆర్థికంగా అన్ని విధాలుగా సహాయం చేస్తారని కోరారు.

## జొన్నగిరి ప్రధాన రహదారి గుత్తి పత్తికొండ....

### రోడ్ల మరమ్మతులు చేయాలి:

### ఎంఆర్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్..

### చిన్న జొన్నగిరి, చిన్న పకీరప్ప





తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): తుగ్గలి మండలం జొన్నగిరిలో గుత్తి పత్తికొండ ప్రధాన రహదారికి మరమ్మతులు తక్షణమే చేపట్టాలని ఎంఆర్పిఎస్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ చిన్నజొన్నగిరి చిన్న పక్కీరప్ప అధికారులును కోరారు. మంగళవారం అయన మాట్లాడుతూ జొన్నగిరి లో ప్రధాన రహదారి పూర్తిగా గుంతలు పడిందాన్నారు. అధికారులు పూర్తిగా పట్టించుకోక పోవడంతో దింతో రాత్రి వేళల్లో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పదితున్నారన్నారు. అదేవిదంగా గుత్తి, పత్తికొండ ప్రధాన రహదారి గుంతల మయంగా మారిందన్నారు. దింతో ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. అందుకు అధికారులు తక్షణమే రోడ్డుకు మారమ్మతులు చేయాలన్నారు. వాటికీ వెంటనే మరమ్మతులు చేయాలని, వెంటనే పరిష్కారం చేయాలన్నారు.రోడ్లకు మరమ్ముతులు చేయక పోతే ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు.

## డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ లతో సమీక్ష సమావేశం

### ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పట్టబద్రుల

### ఓటర్ నమోదు పై స్పెషల్ డ్రైవ్ :మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ



**చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి) అక్టోబర్ 22: చిలకలూరిపేట స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశం లో పట్టణంలోని డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ లతో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మాజీమంత్రి వర్యులు స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు డ్వాక్రా సంఘాల**



**రిసోర్స్ పర్సన్ లు ప్రభుత్వ లక్షలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు, గతంలో డ్వాక్రా రుణాల మంజూరు పై రిసోర్స్ పర్సన్ ల పై వచ్చిన ఆరోపణలపై మాజీ మంత్రి వర్యులు ఆగ్రహం వ్యక్తం చేసిన మాట మీకు విదితమే,అటువంటి ఆరోపణలు రాకుండా డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ లు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.అదేవిధంగా పట్ట బద్రుల ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి 2021 నాటికి డిగ్రీ పూర్తి అయిన వారు ఎవరైనా వారి ఓటు నమోదు చేసుకునే విధంగా రిసోర్స్ పర్సన్ ల పరిధిలోని డ్వాక్రా గ్రూపుల ఉన్న విద్యావంతులకు తమ ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. పట్టణంలో ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పట్టబద్రుల ఓటర్ నమోదు పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కంచర్ల కరుణ ,మెప్మా సి ఓ లు మద్దూరి మల్లికార్జున రావు, శ్రీనివాసరావు, వనజ ,భూలక్ష్మి ,అషాలత తదితరులు పాల్గొన్నారు.**

## పాలకుడు ఎలా ఉండాలో చంద్రబాబును చూసి నేర్చుకోవాలి: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేకరి) అక్టోబర్ 22: పాలకుడు ఎలా ఉండాలో, సంక్షోభంలో కూడా సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా పరిపాలన ఎలా సాగించాలో జగన్ ఇప్పుడైనా ముఖ్యమంత్రి చంద్రబాబును చూసిన నేర్చుకోవాలన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. ఎన్ని అడ్డంకులున్నా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం గురించి కారుకూతలు మానేయాలని హితవు పలికారు. నిద్రలేచినప్పుడల్లా ప్రభుత్వంపై విమర్శలు చేయడం, తర్వాత బెంగళూరుకు పోయి విశ్రాంతి తీసుకోవడం కాకుండా రాష్ట్రంలో జరుగ్నుతున్న సంక్షేమం, అభి వృద్ధిని రెండు కళ్లతో ఒకసారి గమనించాలన్నారాయన. చిలకలూరిపేట గ్రామీణ మండలం కట్టుబడివారిపాలెం, గంగన్నపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. రూ.21 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మట్లాడిన ఆయన రానున్న సంక్రాంతి నాటికి పల్లెలన్నీ కొత్త రోడ్లతో, పక్కా డ్రైన్లతో కొత్త కళతో దర్శనమిస్తాయన్నారు. 2014-19 మధ్య గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం తర్వాత మళ్లీ ఇదే పనులు చేయడమంటే, జగన్ అయిదేళ్ల పాలన ఎంత అధ్వాన్నంగా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. తను చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పుకోలేక, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకో లేకనే వైకాపా అధినేత కూటమి ప్రభుత్వంపై, అధికార ప్రజాప్రతినిధులపై బురద గుమ్మరించడం పనిగా పెట్టుకున్నారని, ఇకనైనా తీరు మార్చుకోవాలన్నారు.

## కొమురం భీమ్ స్ఫూర్తితో పోరాటాలు చేస్తాం.. కొమురం భీమ్ జయంతికి నాయకుల ఘన నివాళి.




చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేకరి )అక్టోబర్ 22:కొమురం భీమ్ ఆదివాసి రాజ్యం కోసం, స్వపరిపాలన కోసం, ఆదివాసీ హక్కుల కోసం వ్యతిరేకంగా పోరాడిన ఒక గొప్ప ఆదివాసి నాయకుడని ఏఐవైఫ్, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు.నాయకులు మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్, అంటూ ఆదివాసుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడని అన్నారు. అడవి బిడ్డల కోసం... ఆత్మగౌరవం కోసం... నిజాం సైన్యంతో పోరాటం చేశారన్నారు. గొండు బొబ్బిలి అని పిలిపించుకున్నారని, ఆదివాసీల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. తెలంగాణ లో గల ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం సంకేపల్లి గ్రామంలో 1901 వసంవత్సరం అక్టోబర్ 22న జన్మించారని అన్నారు. ఆదివాసులకు జరుగుతున్న అన్యాయలను చూసిన కొమురం భీమ్ 16 ఏళ్ల వయసు నుంచే పోరాటం చేశారని అన్నారు. అదివాసుల కోసం ప్రత్యేకమైన గెరిల్లా సైన్యం ఏర్పాటు చేసి వీరోచితంగా పోరాటం చేశారని అన్నారు. 1940 వ సంవత్సరం లో నిజాం సైన్యం జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందారని అన్నారు. అటువంటి మహెూన్నతమైన కలిగిన వ్యక్తిని ఈనాటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన స్ఫూర్తితో గిరిజన హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీను నాయక్, మొగిలి సాంబయ్య బి. చిన్న నాయక్, కొండ్రముట్ల నాగేశ్వరరావు,భూపని వెంకట్, బి. రాంబాబు నాయక్,బి. శ్రీనివాసరావు, పుట్టా వెంకట బుల్లోడు, యం.వెంకటేష్ నాయక్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి జివి అరవింద ను సన్మానించిన పువ్వాడి వెంకటేశ్వర్లు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్ ):పామూరు పంచాయతీ నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన జి వి అరవింద ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పువ్వాడి రామారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, గుంటుపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో వచ్చిన, భూ సమస్యలు పరిష్కారం కోసమే గ్రామసభ

**సిద్ధవటం, మండలం రిపోర్టర్ - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండలంలోని ఉప్పరపల్లె వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రంలో మంగళవారం రీసర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కార మార్గంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిద్ధవటం మండల తాసిల్దార్ మురాషా వలి మాట్లాడుతూ సిద్ధవటం మండలంలో 18 రెవెన్యూ గ్రామాలలో నాలుగు గ్రామాలైన ఎస్ రాజంపేట మందపల్లె జంగాలపల్లె శాఖరాజు పల్లె రెవెన్యూ గ్రామాలలో గత ప్రభుత్వంలో రీ సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నాలుగు గ్రామాలలో రీ సర్వేలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ముఖ్యంగా నాలుగు అంశాలపై అర్జీలను తీసుకోవడం జరుగుతుందని ప్రతి అర్జీకి రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రతి అర్జీని కంప్యూటర్లలో నిక్షిప్తం చేసి ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామన్నారు గ్రామ సర్వేయర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ పట్టాదారుని పేరు, జాయింట్ ఎల్ పి ఎం, ఏరియా విస్తీర్ణం, భాగ పరిష్కారాల లాంటి సమస్యలను పరిష్కార మార్గం చూపిస్తామన్నారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్వో శివశంకర్ పంచాయతీ సెక్రెటరీ సంధ్య రైతులు ప్రజలు పాల్గొన్నారు.**

## ఘనంగా ప్రారంభమైన 68వ రాష్ట్ర స్థాయి యస్.జి.యఫ్ అండర్ -17 ఫెన్సింగ్ బాల బాలికల క్రీడలు



నంద్యాల మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్ ): విద్య శాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు 68 వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాల బాలికల ఫెన్సింగ్ క్రీడలు నంద్యాల పట్టణంలో ని స్థానిక పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం లో ఈ రోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. నంద్యాల జిల్లా విద్యా శాఖ అధికారి సుధాకర్ రెడ్డి సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమము నంద్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఉర్దూ డి.ఐ



హాసముద్దీన్ నంద్యాల యం.ఈ.ఓ బ్రహ్మం నాయక్, మహానంది ఎంఈఓ రామసుబ్బయ్య ,సిరివెళ్ల ఎమ్ఈఓ శంకర్ ప్రసాద్, కోవెలకుంట్ల ఎంఈఓ వెంకట్రామిరెడ్డి, ఉయ్యాలవాడ ఎంఈఓ రఘురామిరెడ్డి, దొర్నిపాడు ఎంఈఓ మనోహర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ అనుదీప్ ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్ హాజరయ్యారు. 13 జిల్లాల నుండి సుమారు 350 మంది క్రీడాకారులు 50 మంది క్రీడాధికారులు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో క్రీడలను చాలా అభివృద్ధి చేశామని ప్రస్తుతం కూడా నంద్యాల పట్టణంలో కూడా క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని, క్రీడాకారులకు వసతులు సమకూరుస్తామని తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ హయాంలో క్రీడాకారులకు మంచి గుర్తింపునిస్తామన్నారు . 13 జిల్లాల నుంచి క్రీడాకారులు నంద్యాలకు రావడం చాలా సంతోషంగా ఉందని ఈ రాష్ట్రస్థాయి పోటీలకు నంద్యాల ఆతిథ్యం వహించడం సంతోషం అన్నారు . క్రీడాకారులు అందరూ బాగా ఆడాలన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా విద్యా శాఖ అధికారి మాట్లాడుతూ క్రీడల విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అనంతరం నంద్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఎన్ఎండి ఫిరోజ్ ని జిల్లా విద్యాశాఖ అధికారి మరియు వ్యాయామ ఉపాధ్యాయులు డి.యస్.ఏ సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి గిడ్డయ్య, ఏపీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏపీ రెడ్డి ,నంద్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్ర, నాగరాజు పి.ఈ.టి మరియు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సంఘం కార్యదర్శి రవికుమార్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఫెన్సింగ్ కోచ్ లు మహేష్,లక్ష్మణ్ వ్యాయామ ఉపాధ్యాయులు శివ కుమార్,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం మరియు మహానంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్వో



నంద్యాల మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా ఆర్ వెంకటరమణ తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మరియు మహానంది ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికముగా తనిఖీ చేశారు.వైద్యాధికారులు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది సమయ పాలన తప్పని సరిగా పాటించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈతనిఖీ లో భాగముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లోని %ల్రా% విభాగాన్ని మరియు అక్కడ వున్నటువంటి రోగులకు, వారికి అందె సేవలు మరియు చికిత్సలు,మందులు, వారి పట్ల వైద్యాధికారి మరియు వైద్య ఆరోగ్యసిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు మరియు %ల్రా% విభాగ్యములోని రికార్డులను మరియు రిపోర్టులను తనిఖీ చేయడమైనది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ



కార్యక్రమాల %×జుజ% మెటీరియల్ ప్రదర్శన ను అవగాహన కొరకు ప్రజలకు మరియు రోగులకు అందుబాటులో ఉండే విధముగా ప్రదర్శించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. కాన్పు వార్డును పరిశీలించి కాన్పు కొరకు వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీ ని వీలైనంత వరకు నార్మల్ కాన్పు అయ్యే విధముగా జాగ్రత్త వహించవలేనని మరియు మాతాశిశు సంరక్షణ చర్యలు తీసుకోవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. బాలింత స్త్రీ కి మరియు పుట్టిన బిడ్డకు అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టవలేనని మరియు వారికి %జీసీ, జీూఖ% కార్యక్రమాల క్రింద రావలసిన రాయితీలు సరైన సమయములో అందించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. మందుల గడిని తనిఖీ చేసి అందులో రికార్డులను పరిశీలించడం జరిగినది మరియు ల్యాబ్ ను, వ్యాధినిరోధకాల గదిని తనిఖీ చేసి తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశాలు జారీచేశారు.

## పీఎం కిసాన్ ప్రతి రైతు నమోదు చేసుకోవాలి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు




సిద్ధవటం, మండలం రిపోర్టర్ జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ): బొగ్గుడి వారి పల్లి, రైతు సేవ కేంద్ర పరిధిలోని, నేకనా పురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏ నాగేశ్వరరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు ప్రభాకర్ రావు,తిప్పారెడ్డి,సుబ్బారెడ్డి, వరి పంట పొలాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల తెగులు, పంపడ తెగులు నివారణకు క్లోరో ఫైరి పాస్ అనే మందు ను ఒక లీటర్ నీటికి 2%ఎశ్రీ% చొప్పున వాడాలని రైతులకు తెలియజేశారు పంట పొలాలను బీడు భూములుగా పెట్టకుండా రైతులు సీజన్ బట్టి పంటలు సాగు చేయాలని తెలియజేశారు ప్రతి రైతు ప్రధానమంత్రి సన్మాన్ నిధి( పీఎం కిసాన్ ) మండల పరిధిలో ఉన్న రైతులు నమోదు చేయించుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ శాఖ అధికారిని, శైలజ, రైతు సేవ కేంద్రం సహాయకులు బి సందీప్, గ్రామ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు,

## జిన్నారం జంగంపేట
## గ్రామాల రైతులు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



జిన్నారం(శుభోదయం న్యూస్ ):సంగారెడ్డి జిల్లా జిన్నారం జంగంపేట గ్రామాల రైతులు గత ప్రభుత్వంలో సర్వే నంబర్ 1001, సర్వే నంబర్ 376, గల భూములను హెచ్ఎండిఏ కు కేటాయించగా నష్టపరిహారం కింద ఒక ఎకరాకు 600 గజాలను కేటాయింపు చేస్తామని గతంలో హామీ ఇచ్చిన మేరకు కేటాయించాలని లేని పక్షంలో యధావిధిగా రైతుల భూములను తిరిగి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రైతులకు పట్టా చేసి ఇవ్వాలని ఈరోజు సోమవారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి,వెంకటేశం గౌడ్ రైతులు తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని అన్నారు ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ ,బ్రహ్మేందర్ గౌడ్ ,నీలం మోహన్,గోవర్ధన్ రెడ్డి,మహేష్, నర్సింగరావు ,శ్రీధర్ గౌడ్ ,శ్రీకాంత్ గౌడ్ ,రమేష్ ,మల్లేష్,రాము,రాజ్ కుమార్, అనిల్, నిఖిల్ గౌడ్,వికాస్,నాని,గంగా రెడ్డి,పవన్ రైతులు మ్యాదరి విట్టల్ ,దుర్గయ్య , పెంటయ్య ,భాస్కర్, రాములు ,సత్తయ్య ,నరసింహులు, రమేష్ ,నీలమ్మ ,బాలమ్మ, యాదమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు
## తూతూ మంత్రంగానే కూల్చివేతలు ఎందుకు



జిన్నారం: (శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఊట్ల గ్రామ శివారులో నక్ష బాట కబ్జా గురౌతుందని వివిధ పత్రికలలో కథనాలు రావడంతో స్పందించిన రెవిన్యూ యంత్రాంగం తూతు మంత్రంగా కూల్చివేతలు చేపట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది సామాన్యులు నిర్మాణాలు చేపడితే ఆగ మేఘాల మీద వచ్చి కూల్చివేసే అధికారులు పలుకుబడి ఉన్న వ్యక్తులు నక్షబాటను చరబట్టి నిర్మాణాలు చేపడితే కబ్జా చేసిన వారికే వత్తాసుగా కూల్చివేతలు చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్వేనెంబర్ 527 భూమిలో మంగపేట, ఊట్ల రెండు గ్రామాల మధ్య ప్రయాణం సాగే నక్ష బాటను పూర్తిస్థాయిలో తెచ్చే విదంగా అధికారులు చర్యలు చేపట్టాల్సింది పోయి నక్ష బాటలో అడ్డంగా నిర్మించిన ప్రహరీ నిర్మాణాన్ని అలాగే వదిలేయడం వెనుక ఆంతర్యం ఏమిటి ఇలాంటి చర్యల వల్ల రెవెన్యూ అధికారులపై



నమ్మకం సన్నగిల్లుతుంది భారీ నిర్మాణం చేపడుతున్న వ్యక్తులకు వత్తాసు పలకకుండా పారదర్శకంగా నక్షబాటను కాపాడాల్సిన పూర్తి బాధ్యత రెవెన్యూ అధికారులదే ఇప్పటికైనా పూర్తిస్థాయిలో కూల్చివేతలు జరిపి నక్షబాటను అందుబాటులోకి వచ్చే విధంగా మండల తాసిల్దార్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.అధికారులు స్పందించకుంటే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు.

## ఇందిరానగర్లో సీసీ రోడ్డు పనులు శంకుస్థాపన చేసిన....
### చైర్మన్, ప్రెసిడెంట్, సీనియర్ నాయకులు దొమ్మాటి శివకుమార్..



తెలంగాణ స్టేట్ బ్యూరో - శివకుమార్ (శుభోదయం న్యూస్ ): సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్ నార్త్ లాలాగూడ ఇందిరానగర్ లిల్లీ మోడల్ స్కూల్ ఎదురు లైన్ లో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న వర్క్ ను



సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదం సంతోష్ కుమార్ గారి సహకారంతో జిహెచ్ఎంసి అధికారులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్తి వాసులతో కలిసి సీసీ రోడ్డు పనులు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం బస్తిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. బస్తివాసులు మాట్లాడుతూ చాలాకాలంగా పెండింగ్లో ఉన్న వర్క్ ను శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరం అని ఇన్చార్జి ఆదం సంతోష్ కుమార్ గారికి ఫోన్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కేకేసి సికింద్రాబాద్ డిసిసి డిస్టిక్ చైర్మన్ గంట రాజు సాగర్, రాము, డివిజన్ అధ్యక్షుడు గణేష్ యాదవ్, దొమ్మాటి శివకుమార్, నాసిర్, భూపతి హరి, ఉపేందర్ ఆమీర్ కోటి వరలక్ష్మి రాంలీలా వెంకటేష్ తిరుమలేష్ నిస్సార్ రవి ముజీబ్ దొమ్మాటి నాగమణి టిప్పు నబి మరికొంతమంది బస్తివాసులు తదితరులు ఉన్నారు.

## డిఏ,పిఆర్సి పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం నవంబర్ 23న చలో ఇందిరా పార్క్- తపస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, (శుభోదయం న్యూస్ ): లింగంపేట్ మండలంలోని భవానీపేట జెడ్ పి హెచ్ ఎస్ లో ఉపాధ్యాయులు డిఏ, పిఆర్ సీ పెండింగ్ సందర్భంగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు.ఎన్నో ఆశలతో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం ద్వారా వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే డిఎ, పిఆర్సి, పెండింగ్ బిల్లులు పరిష్కారం అవుతాయని, ఉపాధ్యాయులు పది నెలలకు పైగా ఎదురు చూస్తునే ఉన్నారు. గత ప్రభుత్వం చేసిన గాయాలను మాన్పించేలా నేటి ప్రభుత్వమైనా ధర్మబద్ధంగా వ్యవహరిస్తుందని ఉపాధ్యాయులు భావించారు. దశాబ్దాల కాలంగా ఒకటవ తేదీన జీతాల చెల్లింపు ఆనవాయితీని కొనసాగించడమే పెద్ద బహుమతి అన్నట్లుగా ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం గమనించాల్సిన విషయం. ఇచ్చిన కనీస హామీలను నెరవేర్చాల్సిన బాధ్యతను మరిచి ఐదు డిఏలు, ఉపాధ్యాయులు ఉద్యోగులు వారి ఖాతాల నుండి రావలసిన జిపిఎఫ్ లు, మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు, జీతాలకు సంబంధించిన సప్లమెంటరీ బిల్లులు, మొదలైన ఏరియర్స్ బిల్లులు ఈ కుబేర్ ద్వారా రావలసిన అనేక పెండింగ్ బిల్లులు పేరుకుపోయి ఉండి, అకౌంట్ లో జమకాక పోవడం పట్ల ఉపాధ్యాయులు వారి కుటుంబాలు, తమ అవసరాలను సర్దుబాటుకై ఇబ్బంది పడుతున్నారు. పీఆర్సీ నివేదికను తెప్పించుకోవడం పట్ల తాత్సారం ప్రదర్శిస్తూ జాప్యం చేయడాన్ని తపస్ తీవ్రంగా ఖండిస్తుంది. ధర్మబద్ధంగా ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక చెల్లింపులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్నోసార్లు నివేదన చేసినప్పటికీ కనీస స్పందన లేకపోవడంతో తపస్ పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించేలా ప్రతి ఉపాధ్యాయుడినీ కదిలించే కార్యక్రమాన్ని చేపట్టింది. కావున ఉపాధ్యాయ మిత్రులందరూ ఈ నిరసన కార్యక్రమాలలో పాల్గొని మన సమస్యల పరిష్కారానికి మనమే ఉద్యమానికి అండగా నిలబడదాం ఉద్యమిద్దాం, సాధించుకుందాం,అని అన్నారు.

## లింగారెడ్డిపేట్ 11వ వార్డ్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఏకగ్రీవం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో 11వ వార్డ్ లింగారెడ్డి పేటలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ బిట్ల సురేందర్ సమక్షంలో ఎర్రోళ్ల ఎల్లు బాబు అధ్యక్షతన 11వ వార్డులోని లింగరెడ్డిపేట్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మర్లు సాయిబాబా, మండల ప్రధాన కార్యదర్శి కుసుల కంటి సాయిలు, కోశాధికారి మొగులయ్య పాల్గొన్నరు. అధ్యక్షుడు బుజ్జిగారి రమేష్, ఉపాధ్యక్షుడు బుజ్జి గారు రాజు, బుజ్జిగారి సాయిబాబు, కార్యదర్శి రామగళ్ళ భాను, సంయుక్త కార్యదర్శి రాపర్తి అశోక్, రామగల రాజు, కోశాధికారి గుడ్డోళ్ళ గంగారం, సలహాదారులు రొడ్డ సాయిరాం, ఈరగల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలలో లక్ష్మాపూర్ ,అడవి లింగాల్, కొక్కొండ, బిక్కనూర్,వెల్లుట్ల,కల్యాణి, మాచా పూర్,తిమ్మారెడ్డీ గ్రామాల్లో మంగళవారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మెరుకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుమల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 పథకాలను అందరికీ అందే విధంగా గడప గడపకు చేరేలా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి చేస్తున్నారని, ఈ సందర్భంగా తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్, సామెల్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా,మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమయ్య, గంట సాయిలు, సంజీవ్ రెడ్డి, పోలీస్ నాగరాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మోర్చా నూతన కార్యవర్గం



కామరెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలో భారతీయ జనతా పార్టీ అనుబంధ సంస్థ అయిన గిరిజన మోర్చా నూతన కార్యవర్గం ఎల్లారెడ్డి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు నవీన్ నాయక్,ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్ పాల్గొన్నారు. నూతన ఎల్లారెడ్డి మండల గిరిజన మోర్చ అధ్యక్షునిగా రాజు , ఉపాధ్యక్షునిగా సర్జన్, ప్రధాన కార్యదర్శులుగా పూల్ సింగ్, నవీన్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. రాబోయే కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజన మోర్చా తరపున పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని తెలియజేయడం జరిగింది.

## భారీ వర్ష బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : పరిటాల శ్రీరామ్
### వర్షం కారణంగా నష్టపోయిన బాధితులకు పరామర్శ



ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): భారీ వర్షం కారణంగా ధర్మవరం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టం జరిగిన ప్రాంతాల్లో శ్రీరామ్ పర్యటించారు. ధర్మవరం పట్టణంలోని పార్థసారథి నగర్, దుర్గా నగర్ తో పాటు పలు ప్రాంతాల్లో శ్రీరామ్ పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ తో కలసి వర్షం కారణంగా జరిగిన నష్టాన్ని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల చెట్లు కూలి ఇళ్లపై పడటంతో చాలా ఎక్కువ నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. మరోవైపు మగ్గం గుంతల్లోకి నీరు వచ్చి వేల రూపాయలు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మవరం మండలం ఓబులనాయునిపల్లి గ్రామానికి చెందిన రైతు కొల్లా ఆదెప్ప భూమిలో కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ మరియు స్తంభాలు రాత్రి కురిసిన వర్షానికి నేలకూలగా వాటిని పరిశీలించారు. విద్యుత్ అధికారులకు మాట్లాడి వాటిని వెంటనే పునరుద్ధరించాలన్నారు. నడిమిగడ్డపల్లి గ్రామానికి చెందిన రైతు అప్పానాయక్ కు సంబంధించిన దాదాపు 5 ఎకరాల్లోని ద్రాక్ష తోట మరియు పంట కోసం ఉపయోగించే రాళు మొత్తం పడిపోగా.. శ్రీరామ్ బాధిత రైతును పరామర్శించి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ధైర్యంగా ఉండాలని నష్టపరిహారం గురించి ప్రభుత్వంతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అలాగే ధర్మవరం చెరువు భారీ వర్షాలకు మరువ పారుతుండటంతో... అక్కడ స్థానిక టిడిపి నాయకులతో కలిసి గంగ పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ భారీ వర్షాలకు ధర్మవరం చెరువు నిండడం సంతోషమే అయినప్పటికీ.. గత రాత్రి కురిసిన వర్షాలకు అపార నష్టం, ఆస్తి నష్టం వాటిలిందన్నారు. ధర్మవరం రూరల్ ప్రాంతంతో పాటు ముదిగుబ్బ ప్రాంతంలో పెద్ద ఎత్తున పంటలకు నష్టం జరిగిందన్నారు. ధర్మవరం పట్టణంలో చేనేతలు కూడా పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు. ఇప్పటికే కమిషనర్ సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేసి నష్టాన్ని అంచనా వేసే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఇంకా వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటా : మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ధర్మవరం చెరువు తోపాటు గోట్లూరు చెరువు, కనగానపల్లి చెరువులు ఏర్లు పొంగిపొర్లుతున్న చెరువుల్ని పర్యవేక్షించిన మంత్రి సత్య కుమార్ కార్యాలయ సిబ్బంది, అలాగే ధర్మవరం మండలం నడిమిగడ్డపల్లి తండాలో వి.అప్పనాయక్ అనే రైతు 5 ఎకరాలలో సాగుచేసిన ద్రాక్ష తోట, దర్శనమల, ఏలుకుంట్ల, ముదిగుబ్బ, నార్సింపల్లి లలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి చాలావరకు పంట నష్టం వాటిలిందని మంత్రి కార్యాలయ సిబ్బంది రాష్ట్ర అభివృద్ధి కొరకై ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి సత్య కుమార్ యాదవ్ కు తెలియజేయడంతో ఆయన వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్లో సంప్రదింపులు జరిపి ఈ వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం కలగకుండా చూడాలని అధికారులను కోరారు, అలాగే పలుచోట్ల రైతులు సాగుచేసిన పంటలు తీవ్రంగా దెబ్బ తినడంతో, నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి వారందరికీ ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## నేను పదవీ విరమణ చేశా.. పెదవి విరమణ చేయలే



రాజకీయాల నుంచి మంచి పేరుతో బయటకు రావడం చాలా అరుదు అని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. మంగళవారం ఆయన మాజీ రాజ్యసభ సభ్యుడు యలమంచలి శివాజీని పరామర్శించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. శివాజీ నాకు చాలా సీనియర్ ఇద్దరం కలిసి చాలా ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నాం అని తెలిపారు. నేడు అవకాశం, కుల రాజకీయాలు, కోట్ల రూపాయలతో రాజకీయాలు చేస్తున్నారు.. నేడు ఎన్నికలకోసం డబ్బులు కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం దారుణం.. నా రాజకీయ జీవితంలో ఎప్పుడు నా జేబులోని 10 రూపాయలు కూడా ఇప్పటివరకు ఖర్చు చేయలేదన్నారు.ప్రజలే ఒకప్పుడు డబ్బులు ఇచ్చి రాజకీయాలు చేయిస్తే నేడు నాయకులు డబ్బులు పెట్టి రాజకీయాలు చేస్తున్నారన్నారు. సిద్ధాంత పర రాజకీయాలు చేయడంలో నేటి రాజకీయ నేతలు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. నాడు గ్రామ సమస్యలకు ప్రజలు ప్రాధాన్యత ఇస్తే.. నేడు స్వంత పనులకు రాజకీయాలు చేస్తున్నారు. రాజకీయాలలో పెనుమార్పులు రావాలని కోరుకొంటున్నానన్నారు.ప్రచార సాధనాలు కూడా చైతన్యాన్ని ప్రదర్శించడం లేదని నా సొంత అభిప్రాయం.. సమాచారం ఖచ్చితంగా ఉంటే.. ఆచారం ఖచ్చితత్వం ఉంటుంది.. పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని, సత్యానికి దగ్గరగా వుండాలని విశ్వసనీయతతో నడవాలని పిలుపునిచ్చారు. నిష్పక్షపాత రాజకీయాలు, నిష్పక్షపాత ప్రచార సాధనాలు ఉంటేనే న్యాయం గెలుస్తుందని సూచించారు. నేను పదవీ విరమణ చేసాను.. పెదవి విరమణ చేయలేదన్నారు.. జై ఆంధ్ర ఉద్యమ కార్యక్రమంలో పెద్దలతో చాలాకాలం పనిచేశానని తెలిపారు. గత ఎన్నికల సమయంలో బూతుల రాజకీయాలు చేసి మాట్లాడిన ఏ ఒక్కరు కూడా ఎన్నికల్లో గెలవక పోవడం అందరూ చూసారు. భారత దేశంలో యువత విదేశాలలో చదువుకోండి తిరిగి మరలవచ్చి గ్రామాలను ప్రక్షాళన చెయ్యండి.. అభివృద్ధి పథంలో నడవండి అని చూశారు.

# ఏలూరు పేకాట కేసు గుట్టురట్టు చేసి.. సంచలన నిజాలు బయటపెట్టిన పోలీసులు



స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): పోలీసుల్లో ఇలాంటి పోలీసులు కూడా ఉంటారా!...సమాజానికి న్యాయం చేయాల్సిన వారే ఇలా ఉంటారా!...సంచలనం అయిన ఏలూరు పేకాట కేసు గుట్టురట్టు చేసి..సంచలన నిజాలు బయటపెట్టిన పోలీసులు...తూర్పుగోదావరి జిల్లా మండలం ముక్కామలలో సెప్టెంబర్ 8న కొందరు వ్యక్తులు పేకాడుతున్నారు. సమాచారం అందుకున్న పెరవలి ఎస్సై అప్పారావు మరో ఇద్దరు కానిస్టేబుళ్లు రైడ్‌కి వెళ్లారు.పేకాట శిబిరంపై దాడిలో ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.6.45 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.అయితే కేసులో మాత్రం రూ.55 వేలు మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు చూపించారు. మిగిలిన డబ్బులు తలా కాస్త పంచుకుని నిందుతులకు స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపేశారు. అయితే ఇక్కడే కథ మలుపు తిరిగింది.రైడ్ జరిగిన సమయంలో ఉన్న టీంలో ఒక కానిస్టేబుల్‌కి నిందితుల్లో ఒకరితో బాగా పరిచయం ఉంది. దాంతో అతడు రూ. లక్ష కానిస్టేబుల్‌కి ఇచ్చి జాగ్రత్తగా దాయమని చెప్పాడు. ఆ తర్వాత లక్ష నగదు దాయమని ఇచ్చిన వ్యక్తి కానిస్టేబుల్ వద్దకు వెళ్లి తన నగదు ఇవ్వాల్సిందిగా కోరాడు. అయితే ఆ లక్ష కూడా రైడ్ అమౌంటులో కలిసిపోయిందని కానిస్టేబుల్ చెప్పటంతో వారిద్దరికీ వాగ్వివాదం జరిగింది.కానిస్టేబుల్ తన దగ్గర ఎటువంటి అమౌంట్ లేదని చెప్పడంతో ఇరువురి మధ్య మాటా మాటా పెరిగింది. దాంతో ఆ వ్యక్తి రైడ్ జరిగిన రోజు కానిస్టేబుల్‌కు తాను ఇచ్చిన లక్ష రూపాయలు నగదు సంబంధించిన సీసీపుటేజ్‌నుజిల్లాఉన్నతాధికారులకు పంపించాడు. దానిపై రహస్య విచారణ జరిపిన జిల్లా ఉన్నతాధికారులు మొత్తం వ్యవహారాన్ని బయటకు తీశారు. లక్షల రూపాయలు సైడ్ అయ్యాయని గుర్తించారు. వెంటనే పెరవలి ఎస్సై అప్పారావుని, రైటర్ బుద్దీశ్వరుడు, కానిస్టేబుల్ చల్లారావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.వారితోపాటు నిడదవోలు సర్కిల్ పరిధిలో ఘటన జరిగిన నేపథ్యంలో నిడదవోలు సీఐ శ్రీనివాసులు నుకూడా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఇలా పెరవలిలో పోలీసులు సస్పెండ్ అయ్యారో లేదో ఏలూరులో మరో రైడ్లో ఏకంగా ముగ్గురు పోలీసులు పేకాడుతూ దొరికిపోయారు. శనివారపుపేట అబ్బిరెడ్డి అపార్ట్‌మెంట్‌లో గత కొంత కాలంగా పేకాట జరుగుతోంది. అయితే దీనిపై జరిగిన పోలిసుల దాడిలో ముగ్గురు కానిస్టేబుల్స్‌తో పాటు మరో 8 మంది వ్యక్తులు అరెస్టు అయ్యారు. వీరిలో కానిస్టేబుల్ రవికుమార్ (ట్రాఫిక్) , బి. ప్రకాష్ (భీమడోలు), ఎ. శ్రీనివాస్ (ఏఆర్ భీమవరం.) ఉన్నారు. వీరి వద్ద నుండి రూ.2,35,500 నగదు, 11 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# జొన్నాడ చోరీ కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్ : రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్





స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): ఆలమూరు మండలం జొన్నాడకు చెందిన చిటికెన సోమరాజు తన భార్య ఆరోగ్యం క్షీణించడంతో వైద్యం నిమిత్తం హైదరాబాదులో నివాసం ఉంటున్న తన పెద్ద కుమార్తె ఇంటికి నెల రోజుల క్రితం వెళ్ళగా అక్టోబర్ 15వ తేదిన సాయంత్రం సోమరాజు చిన్న కుమార్తె, అల్లుడు జానా మారుతీ శివారామ్ లు వచ్చి కొన్ని బంగారు వస్తువులు తీసుకొని మిగిలిన వస్తువులు అదే ఇంట్లో భద్రపరచి యధావిధిగా తాళాలు వేసి వెళ్లి పోయినట్లు, అక్టోబర్ 10వ తేదిన పనిమనిషి ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రపరచు నిమిత్తం వచ్చి చూచేసరికి ఇంటి ప్రధాన ద్వారాలు తెరిచి ఉండటంతో వెంటనే తన యజమాని కి ఫోన్ ద్వారా తెలియపరచగా, సోమరాజు అల్లుడైె జానా మారుతీ శివారామ్ కి ఫోన్ ద్వారా ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు బద్దల కొట్టి ఇంటిలో ఉన్న బంగారు వస్తువులను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గుర్తించి ఆలమూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా ఆలమూరు ఎస్సై ఎం అశోక్ కేసు నమోదు చేసి ఈ కేసును చాలెంజిగా తీసుకున్న రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ తనదైన శైలిలో దర్యాప్తు చేపట్టగా ఆలమూరు మండలం జొన్నాడ వద్ద అనుమానాస్పదంగా తిరుగుచున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. దీనిపై రావులపాలెం సిఐ సిహెచ్ విద్యాసాగర్ స్థానిక పోలీస్ స్టేషన్లో వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం భీమవరం వన్ టౌన్ బ్రాహ్మణ వీధి గునుపూడి పరిధి చెందిన ప్రస్తుతం ఏలేశ్వరం కాలేజీ రోడ్ నివాసముంటున్న పందిరి వెంకటనారాయణ, నెల్లూరు కోటమెట్ట షాదీ మందిర్ ప్రాంతానికి చెందిన షేక్ అహ్మద్ బాషాలను అరెస్టు చేసి విసరణ జరపగా ముద్దాయిలు ఇరువురు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. జొన్నాడలో దొంగలించబడిన మొత్తం బంగారు ఆభరణాలు 312 గ్రాములు, రెండు రోల్డ్ గోల్డ్ గాజులు కాగా ప్రస్తుతం 121 గ్రాములు బంగారు ఆభరణాలు, రెండు రోల్డ్ గోల్డ్ గాజులను స్వాధీనపరచుకోగా, మిగిలిన వస్తువులను నెల్లూరు ప్రాంతం నుండి రికవరీ చేయవలసి ఉన్నందని తెలిపారు. ముద్దాయిలను ఆలమూరు మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకున్న రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై ఎం అశోక్, పోలీస్ సిబ్బంది సుబ్రహ్మణ్య స్వామి, ఎస్ బ్లేసన్, పి గంగాధర్, కే రాంబాబు, నెహ్రు, బి శ్రీనివాసరావు, కెవివి రవికుమార్, వి చిట్టిబాబులను కొత్తపేట డిఎస్పి వై గోవిందరావు అభినందించారు.

# పంచాయతీ కార్యదర్శి జివి అరవిందను సన్మానించిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): పామూరు పంచాయతీ నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన జి వి అరవింద ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన పామూరు పంచాయతీ వార్డు సభ్యులు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, షేక్ సుభాని, గుత్తి మహేష్, ఎం రమణయ్య, మీనిగ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డ వాగులో అక్రమ కట్టడానికి రెవెన్యూ అండ .....










విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్ ): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ పరిసర ప్రాంతంలో సర్వేనెంబర్ 206గెడ్డ వాగులో అక్ర నిర్మాణాలకు రెవెన్యూ అధికారులు అండదండలు అందిస్తున్నారు. గెడ్డ వాగులపై ఎటువంటి ఆక్రమణలు జరగకుండా చూడాల్సిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కవరంతో ఆక్రమణదారులతో లంచాలు తీసుకుని వారికి సహాయ సహకారాలు అందించడంతో రాత్రికి రాత్రి గెడ్డవాగాలలో బోరింగ్ నిర్మాణం కొనసాగుతోంది. వీటిపై స్థానికుల ఫిర్యాదు చేసిన వినిపిస్తున్నాయి. గెడ్డ వాగుల్లో ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు ఆర్డర్ ఉన్న తమకు పట్టనట్లు వీఆర్వో వ్యవహరిస్తున్నారు. ఆక్రమణ జరుగుతున్న వీఆర్వో పట్టించుకోకపోవడాన్ని స్థానికులు జిల్లా కలెక్టర్కు ఇప్పటికే ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ నాకేమిటి అంటూ వీఆర్వో గంధవరపు సత్యనారాయణ ఆక్రమణదారులను ప్రోత్సహించడం వెనక పెద్ద మొత్తంలో నగదు చేతులు మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములు గెడ్డ వాగులు రక్షించాల్సిన రెవిన్యూ సిబ్బంది వీఆర్వో నుండి ఎంఆర్ఓ వట్టించుకోలేదని ఆరోపణలు ఆక్రమణదారులకు కొమ్ము కాయండంతో పరవాడలో గెడ్డ వాగులు ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి గెడ్డ వాగులలో ఆక్రమణలకు ప్రోత్సహించి లంచాలు తీసుకుంటున్న ఉద్యోగులపై ఏసీబీ అధికారులు తగిన విచారణ నిర్వహిస్తే అవినీతి అధికారులు దొరికే అవకాశం ఉందని దీనిపై ఇప్పటికే పరవాడలో వీఆర్వో గంధవరపు సత్యనారాయణ అరాచకాలపై ఫిర్యాదులు చేయడానికి పలువురు సిద్ధంగా ఉన్నారు.

# వాహన తనిఖీలు చేపట్టిన సిఐ హాజరత్తయ్య, ఎస్ ఐ నాగమల్లేశ్వరరావు



సింగరాయకొండ రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):స్థానిక టోల్ ప్లాజా వద్ద సింగరాయకొండ సిఐ చావా హాజరత్తయ్య, టంగుటూరు ఎస్ఐ నాగమల్లిశ్వరావు సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించి హెల్మెట్, లైసెన్సు, రాష్ డ్రైవింగ్, వాహనం యొక్క ఆర్సి లేని 20 మంది వాహనదారులకు రూ. 15,300 జరిమాన విధించారు. సీఐ హజరత్త య్య మాట్లాడుతూ ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటాము అని, రాష్ డ్రైవింగ్ చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని యువతకు పిలుపునిచ్చారు. హెల్మెట్ను తప్పనిసరిగా వాడి ప్రాణాలను కాపాడుకోండి అని తెలియజేశారు.

# ప్రెస్ క్లబ్ కు వితరణ చేసిన సామాగ్రి ఏమైంది...? జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) యూనియన్ సభ్యులు




ధర్మవరం, నియోజకవంం ఇంచార్జ్ - గోవర్ధన రెడ్డి (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం ఎన్జీవోం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జర్నలిస్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జాప్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, బత్తిని మధుసూదన్, బండి సంజయ్ లు, మీడియాతో మాట్లాడుతూ పాత్రికేయుల పేర్లు చెప్పి ఒక చేనేత నాయకుడి దగ్గర లక్ష 20 వేల రూపాయలు, అలాగే ఫోటో స్టూడియో యజమాని వద్ద 15,000, వేలు రూపాయిలు ఇవే కాకుండా పాత్రికేయులు పేర్లు చెప్పి అక్కడక్కడ వసూలు చేసిన నిధులకు లెక్కలు తేల్చాలని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు డిమాండ్ చేస్తున్నాము.ఐదు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ ప్రెస్ మీట్ లు పెట్టి వారి వద్ద నుండి వసూలు చేసిన డబ్బు కు లెక్కలు చూపాలని అడిగే వారు లేరని సంఘం పేరుతో దోచుకొని తినడం సబబు కాదని హెచ్చరిస్తున్నాము. ప్రెస్ క్లబ్ కు దాతలు వితరణ చేసిన ఇన్వర్టర్, సన్ డైరెక్ట్ బాక్స్, మరియు వన్ హెచ్ పి మోటర్, కంప్యూటర్, ఎవరి దగ్గర ఉన్నాయో వారు కచ్చితంగా చూపించాల్సిన అవసరం ఉంది అని కోరుతున్నాము. అలా చూపనిపక్షంలో లీగల్ గా కోర్టులో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుందని తెలియజేస్తున్నాము. అంతేగాకుండా బిజెపి వారిపై గొడవ జరిగినప్పుడు ఫర్నిచర్ పగలగొట్టినప్పుడు, ఫర్నిచర్ కోసం డబ్బులు చెల్లించడం కూడా జరిగింది. ఫర్నిచర్ కోసం ఇచ్చిన డబ్బులు ఫర్నిచర్ తెచ్చారా లేక ఆ డబ్బులు ఏమయ్యాయి అన్నది కూడా తేల్చాసిన అవసరం ఉంది. ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని తమంతకు తామే ఎన్నికల నిర్వహించుకుని,తోటి పాత్రికేయులు పట్ల చిన్న చూపు చూస్తూ, వారిని అగౌరవపరుస్తూ, మీరు తీసుకుని నిర్ణయాలు సరైనవి కావని హెచ్చరిస్తున్నాము. స్టేట్ కమిటీల ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించి ఆ ఎన్నికల్లో ఎవరు గెలిచినా వారికి మద్దతు తెలుపుతూ స్వాగతిస్తామని తెలియజేస్తున్నాము. సమాజంలో అందరికీ అనుసంధానంగా పనిచేసిన పాత్రికేయులు మన సంక్షేమం కోసం మనం పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి అందరూ కలిసి ముందుకు వెళితే మంచిదని కూడా భావిస్తున్నాం. ఇందులో మా స్వార్థం ఏమీ లేదు చిన్న పత్రిక,పెద్ద పత్రిక,చిన్న ఛానల్, పెద్ద ఛానల్ అనే తేడా లేకుండా వారిని సమంగా చూడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది. కాబట్టి పాత్రికేయ మిత్రులు ఒక్కసారి ఆలోచించి, స్టేట్ కమిటీల ఆధ్వర్యంలో ఎన్నికలకు వెళ్లాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (%జీూూూా%) యూనియన్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు వైష్ణవ శ్రీనివాసులు, బత్తిని మధుసూదన, బండి సంజయ్, ఆర్ గోవర్ధన రెడ్డి, ఎం దొడ్డప్ప, ఎం నరసింహులు, రాజు, రామాంజనేయులు, కనుముక్కల చిరంజీవి, అప్సర్, రవి వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# కనగానపల్లిలో అత్యధికంగా వర్షపాతం నమోదు : ఆర్డిఓ మహేష్




ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్ ): ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఈనెల 21వ తేదీ ఉదయం 8 గంటల నుండి 22వ తేదీ ఉదయం 8:30 గంటల వరకు కురిసిన వర్షపాతం వివరాలను ఆర్డిఓ మహేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ పరిధిలో కనగానపల్లి మండలం లో 198.2 మిల్లీమీటర్లు అధిక వర్షపాతం నమోదయిందని, అదేవిధంగా ధర్మవరంలో 78.6 మిల్లీమీటర్లు, బత్తలపల్లి లో 60.4, తాడిమర్రి లో 56.4, ముదిగుబ్బలో 72.4, చెన్నై కొత్తపల్లి లో 95.4, రామగిరిలో 98.4 మొత్తం 659.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ గోపాల్ పాల్గొన్నారు.

# ధర్మవరం చెరువును పరిశీలించిన.... జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకం మధుసూదన్ రెడ్డి



ధర్మవరం, నియోజకవంం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): నియోజకవర్గంలో గత రెండు రోజులుగా రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా నియోజకవర్గంలోని పలు మండలాలతో పాటు అనేక గ్రామాలు కూడా తీవ్రంగా నష్టపోయాయి. సమాచారం అందుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వర్షపాతం, వల్ల నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పట్టణంలోని ధర్మవరం చెరువుకు చేరుకొని అక్కడ పరిశీలించి చెరువు పూర్తిగా నిండడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చెరువు పూర్తిగా నిండడం వల్ల కట్ట తెగితే ఊరికే ప్రమాదం వస్తుందని, తెగకుండా నీటిని పక్కకు మళ్ళించే విధంగా మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. తీవ్ర వర్షపాతం వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరిని కూడా ఎన్డీఏ ప్రభుత్వం తప్పక ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, రేగాటిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం చెరువుకు గంగపూజ చేసిన... మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి అనుచరులు అభిమానులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో ధర్మవరం చెరువుకు అత్యధికంగా నీరు చేరుతోంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు అనుచరులు చెరువు కట్ట వద్దకు వెళ్లి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2017 సంవత్సరంలో ధర్మవరం చెరువులో ముళ్ళ చెట్లు వ్యర్థాలతో నిరుపయోగంగా ఉన్న ధర్మవరం చెరువును అప్పటి ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తన సొంత నిధులతో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి వాటిని తొలగించడం జరిగిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో శ్రీశైలం డ్యామ్ నుండి హంద్రీనీవా కాలువ ద్వారా ధర్మవరం చెరువుకు పై నియోజకవర్గ ఎన్ని అడ్డంకులు సృష్టించిన కాలువ వందలాదిమంది పోలీస్ వారి నడుమ కాలువ గట్లపై గస్తీ పెట్టి సూర్యనారాయణ స్వయంగా తిరుగుతూ ధర్మవరం ప్రాంతం రైతన్నలు బాగుండాలన్న దృఢ సంకల్పంతో నీరును తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

